చందా వివరములు
బుధవారపు సచిత్ర వారపత్రిక
రూ. [నయాపైసలు]
సంవత్సర చందా ... 13 00
అర్ధ సంవత్సర చందా ... 6 50
విడి పత్రిక ... ,, 25
భారతి (సచిత్ర మాసపత్రిక)
సంవత్సర చందా ... 12 00
అర్ధ సంవత్సర చందా ... 6 00
విడి ప్రతి ... 1 00
ఆంధ్ర పత్రిక — మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 79 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO గురువారం 20-6-1957 Reg. No. M. 1118

పటాస్కర్ చెప్పేది తీర్పు కాదు పరిష్కార పద్ధతి

అధికారం ప్రజల సేవకోసమే

అవినీతికి పాల్పడతగదని మొరార్జీ హెచ్చరిక

బెంగుళూరు, జూన్ 18: కేంద్ర ప్రభుత్వపరిశ్రమల వాణిజ్యశాఖమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ యివాళ, మైసూరు శాసనసభా భవనంలో, సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ "అధికారంఅనేది ఏదో గౌరవమని, ప్రజలసేవకు ఉద్దేశింపబడిన సాధనం కాదని అనుకొంటే, మనిషి అవినీతికి లోనవుతాడు. శాసనసభల్లో ఉండే వారికి సంపూర్ణమైన అధికారం ఉన్నది. ఆ అధికారాన్ని ప్రజలమేలు కోసం ఉపయోగించాలి. అంతేగాని అదికేవలం అధికారసంపాదనకోసం గాదు" అని హెచ్చరించారు.

సభాపతి నిర్వర్తించే బాధ్యత విషయం చెబుతూ ఇలా అన్నారు: "సభాపతి కూడా శాసనసభకు ఎన్నికైన ప్రతినిధే. అయితే శాసనసభ తన కార్యాన్ని సక్రమంగా నెరవేర్చేందుకు సభాపతికి ఇవ్వాలని ఎక్కువ అధికారం ఇచ్చారు. సభాపతి అధికారానికి పరిమితి పడినప్పుడు శాసనసభ అధికారం ఆయనమీద మోతుంది. అదుపు అనేది ఉండదు. అప్పుడు శాసనసభ తాను అనుకున్నదానికి ఏర్పడిందో అదినిచేయ లేకపోవచ్చును. తన అధికారాన్ని తాను వినియోగించుకోలేకపోవడం. కాబట్టి సభాపతి ఎల్లప్పుడూ అపోహలకు ఎదురు నిల్చుకుండా ప్రవర్తించవలసి వస్తుంది. అటువంటప్పుడు తనకు తెలిసిగాని తెలియక ఏదో ఒక నిర్ణయం ఇవ్వడం. అటువంటి నిర్ణయం ఇచ్చినప్పుడు, ఆ నిర్ణయం సరియైనదా కాదా అని ఆలోచించి సేవచేసేవాడవుతాడు. శాసనసభకూడా ప్రజలకు ఉత్తమ సేవ చేయగలుగుతుంది."

అయినా ఒప్పుకోవాల్సిన నైతిక బాధ్యత ఉందని శ్రీసంజీవరెడ్డి ప్రకటన

హైదరాబాదు, జూన్ 19: "సరిహద్దు సమస్యపరిష్కారానికి పద్ధతి సూచించడమే పటాస్కర్ మధ్యవర్తిత్వం ఉద్దేశ్యం. అంతేగాని ఆయన యీసమస్యపై వెల్లడించే అభిప్రాయాలు తీర్పు అని భావించరాదు. అయినా ఆ అభిప్రాయాలను ఒప్పుకోవలసిన నైతికబాధ్యత ఉభయపక్షాలపైనా ఉంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న పత్రికా విలేఖరులతో చెప్పారు.

ఉభయపక్షాలు అడిగాయి గాబట్టే యీ వివాదం తీర్పుకింద సహాయపడడానికి పటాస్కర్ అంగీకరించారు అని ముఖ్యమంత్రి అన్నారు.

"ఈ వివాదానికి అంతవేది ఉండాలి. ఇదీ యింతటితో శాశ్వతంగా తేలిపోవాలని నా అభిలాష. మద్రాసు ముఖ్యమంత్రి కూడా యిలాగే అనుకొంటున్నారని నా నమ్మకం" అని సంజీవరెడ్డి చెప్పారు.

పటాస్కర్ నివేదిక బహుశా కేంద్ర ప్రభుత్వ దేశీయాంగమంత్రి పండిట్ పంత్‌కు పంపిస్తారని ముఖ్యమంత్రి అన్నారు.

"హోసూరును గురించి బెంగళ్పటు జిల్లాలోని తెలుగు ప్రాంతాలనుగురించి ఆంధ్రప్రదేశ్ చక్కగా వివరించింది. పదాభావంతో అర్థంచేసుకొన్నట్లయితే, యీ తగాదా పరిష్కారానికి చిక్కేమీ ఉండదనే నా ఉద్దేశ్యం. పటాస్కర్ ఉభయపక్షాలవాదం విన్నారు. అసలు సమస్యలేమిటి, యీ వివాదం చరిత్ర యేటువంటిది అన్నీ తెలుసుకొన్నారు. పటాస్కర్ నిర్ణయాలు ఉభయపక్షాలకు న్యాయంగా ఉంటాయనే నా నమ్మకం" అని సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి భుజానికి దెబ్బతగలడంవల్ల రెండు వారాలబట్టి పచివాలయానికి రావడంలేదు. నిన్న పత్రికా విలేఖరులు వారి యింటికి వెళ్లి కలుసుకొన్నారు.

టోకు వస్త్రవ్యాపారుల ఆందోళన సంగతి ఆయుద్దృష్టికి తేగా న్యాయమైన కోర్కెలను పరిశీలిస్తాం. అయినా పన్నులను సవరించాలంటే అది శాసనసభ చేయాల్సిన పని అన్న సంగతి ప్రజలు గుర్తించాలి" అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం నిర్మాణం విషయంలో ఏవిధమైన అపోహలు పెట్టుకోవద్దని తెలంగాణనుంచి వచ్చే రాబడి సేగాక అవసరమైతే యింకా ఎక్కువ డబ్బుకే తెలంగాణ అభివృద్ధికి కేటాయిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

కృష్ణా పుష్కరాలు ప్రారంభం

విజయవాడ, జూన్ 19: కృష్ణా పుష్కరాలు ఈరోజున ప్రారంభమైనవి. సెలవుదినం పనివేలుమందికి పైగా కృష్ణానదిలో స్నానంచేసి పునీతులు అయ్యారు.

పుష్కర నగరంవద్ద పదితీరాలపై పోలీసు బందోబస్తూ ఏర్పాట్లు జరిగినవి.

శీతజ్వరం వ్యాప్తి యాత్రికుల రవాణాకు ప్రత్యేకంగా రైలుబండ్లు, బస్సులు నడపడానికి లోగడచేసిన ఏర్పాట్లు రద్దు చేసిన కారణం చేత ఇతరప్రాంతాలనుంచి చాలతక్కువమంది యాత్రికులు ఇక్కడికి వచ్చారు. స్నానఘట్టాలు కొంచెం ఇరుకుమీద ఉండి నిర్మానుష్యంగా కనిపిస్తున్నవని చెప్పవచ్చు.

పుష్కరాలు ఈరోజు ప్రారంభమని పటాసులు విల్సిస్తున్నా కొందరు ఈనెల 21 వ తేదిని, మరికొందరు జూన్ 26 వ తేదిని ప్రారంభం అవుతవని చెబుతున్నారు.

భారత పాకిస్తాన్ హద్దుల్లో సంఘర్షణ

ఇద్దరు పాకిస్తానీయుల మరణం

ఫజిల్కా (భారత - పాకిస్తాన్ సరిహద్దు) జూన్ 18: నిన్నరాత్రి పంజాబ్ (భారత) సాయుధ పోలీసులతో తుపాకీయుద్ధంలో దొంగతనంగా సరుకులు చెరవేస్తున్న ఇద్దరు పాకిస్తానీయులు భవాల్పూరు (పశ్చిమ పాకిస్తాన్) లోకి వెళ్లటానికి భారత పాకిస్తాన్ సరిహద్దు దాటుతుండగా చనిపోయినట్లు తెలుస్తుంది.

ఎవరువారని అదలించేటప్పటికి పాకిస్తానీయులు భారత భూభాగంలోని రూపోనగర్ మెట్టుకు సమీపంలోని బకౌయిన్‌వాలా గ్రామానికి అయిదు వందల గజాలదూరంనుంచి తుపాకులు కాల్చారు. భారత జవాన్లు లక్ష్యం 2100 లు, ఒక నాటుపిస్తోలు, కొన్ని తోటాలు వీరివద్ద దొరికాయి.

ఇలాకొ మాజిస్ట్రేటు శ్రీ రఘుబీర్ చంద్ అగర్వాల్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటుతో కలిసి విచారణ నిమిత్తం ఇవ్వాళ ఉదయం సంఘటన జరిగిన స్థలానికి వెళ్ళారు. చనిపోయిన వారి శవాలకు గుర్తింపులేదని పోలీసు వర్గాలద్వారా తెలుస్తోంది.

సభల నిషేధానికి కలెక్టర్లకు అధికారం

శీతజ్వర వ్యాప్తి నిరోధ చర్యలు

హైదరాబాదు, జూన్ 19: 50 మందికి మించి జనం ఎక్కడా గుమికూడకుండా నిషేధించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఇచ్చింది. ప్రజారోగ్యచట్టం 75 సెక్షన్ క్రింద ఈ అధికారాన్ని, అవసర మనుకొన్న సందర్భాలలో కలెక్టర్లు వినియోగించవచ్చు.

రాష్ట్రప్రభుత్వ ఆరోగ్యశాఖకార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్త ఈ విషయం నిన్నపత్రికావిలేఖరులకు చెబుతూ "పరిస్థితి అంత ఉపద్రవకరంగా లేదని ఆ అధికారాలను వినియోగించవలసిన అవసరము యేర్పడకపోవచు నని ఇద్దరు కలెక్టర్లు గూడా మాకు తెలియపర్చారు" అని అన్నారు.

శ్రీ గుప్త, ప్రస్తుతం హైదరాబాదు సికిందరాబాదులలోను, రాష్ట్రంలో యితరత్రాను, ప్రస్తుతం శీతజ్వరం పరిస్థితి ఎలా ఉన్నదీ వివరించారు.

"శీతజ్వరం అంటువ్యాధిగా పరిణమించి మనందరికీ చాలా అసౌకర్యం కలిగించినా, వస్తుత: అదిప్రమాదకరమైనదికాదు. మే 28 నుండి జూన్ 15 లోగా రాష్ట్రమంతటా యీ జ్వరం సోకి ప్రభుత్వ ఆసుపత్రులలో చేరిన వారి సంఖ్య 8241. ఇందులోనీ ఒక్కరూ చనిపోలేదు" అని గుప్త చెప్పారు.

ఈ జంటనగరాలలోనూ, రాష్ట్రంలో మిగతాచోట్లనుట్ల వ్యాధి చికిత్సకు నివారణకు ప్రభుత్వంచేసిన ఏర్పాట్లు సంగతి ఆయన వివరించారు.

పుష్కరాలకోసం లక్షలాది జనం కానడమువల్ల కలిగా మహాచి భ్యాధులు ప్రబలమయ్యే అవకాశం ఉందని, జనం రాకుండా సాధ్యమైనంతవరకు నిరుత్సాహ పరచవలసిందిగా ముఖ్యంగా తెలుగు పత్రికలవారిని గుప్త కోరారు.

జంటనగరాలలో పరిస్థితి

"17-వ తేదీ సోమవారం నాటికి హైదరాబాదు ప్రభుత్వ ఆస్పత్రులలో 685 మంది సికిందరాబాదు ఆసుపత్రిలో 160 మంది, మొత్తం 845 మంది శీతజ్వరం కోసం లున్నారు. అయితే గతవారములో శీతజ్వరం సోకినవారి సంఖ్య విపరీతంగా పెరిగింది. ఆదివారం (16-వ తేదీ) నాడు 129 మంది, సోమవారంనాడు 140 మంది హైదరాబాదు ఆసుపత్రిలో చేరారు. ప్రైవేటువైద్యుల వద్ద చికిత్సపొందుతున్నవారి సంఖ్య తెలియదు" అని గుప్త అన్నారు.

వ్యాధినిరోధక చర్యలు

వ్యాధి నిరోధక చర్యలు గురించి ఇలా వివరించారు:

"రాష్ట్రమంతటా శీతజ్వరాన్ని, అంటువ్యాధిగా పరిగణించాలని ప్రభుత్వం ప్రకటించింది. ఆరోగ్యశాఖాధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించడానికివీలుగా, ప్రజారోగ్య చట్టము 76 1. 2. అంటువ్యాధుల చట్టము 16 1. 2. నిబంధనల ప్రకారం అధికారాలను ఉపయోగించుకోడానికి అనుమతి ఇవ్వడమైంది.

జంట నగరాలలో ఉదయం, మధ్యాహ్నం, సమయంలో సినీమా ప్రదర్శన లేమీ జరుపరాదని ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. మొదటిఆట రాత్రి 7 గంటలలోగా ప్రారంభించరాదని కూడా ఉత్తర్వు జారీ అయింది. ఈ ఉత్తర్వు 24 వరకే వర్తిస్తుంది కాని మరోవారం పొడిగించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. పాఠశాలలు కూడా జులై 1 వ తేదీ దాకా తెరవరాదని ఉత్తర్వును పొడిగించవచ్చు. జంట నగరాలలో వ్యాధి నివారణకు ప్రభుత్వం చేసిన యేర్పాట్లు ఇవి. శీతజ్వరం పోకినవారికి కొన్ని ప్రత్యేకమైన ఆసుపత్రులలోనే చికిత్స లభిస్తుంది. ఇక జంట నగరాలలో ప్రభుత్వాసుపత్రులన్నింటిలోనూ, యితరులను చేర్చుకొనడానికి ప్రత్యేక పడుపాయలు చేయడమైంది.

ప్రతి ఆసుపత్రిలోనూ సాధారణముగా లభ్యమయ్యే సౌకర్యాలనే తాత్కాలికంగా ఎక్కువచేయడం జరిగింది.

జంటనగరాలలో ఆరు ఆసుపత్రులకు అనుబంధముగా "ఇంటికి వెళ్ళి చికిత్సచేసే కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి. ప్రాంతాలలో ఎవరికైనా శీతజ్వరం సోకినట్లయితే, వారు ఉదయం 9, మధ్యాహ్నం 1 గంటలోపల సాయంత్రం 3, 6 గంటల లోపుగా తెలియపరిస్తే యీ కేంద్రాల వైద్యులు

(4 వ పుట చూడుడు)

దేశాభివృద్ధి పారిశ్రామికులు తోడ్పడాలి

శ్రీ మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 18: "పారిశ్రామికులు భయాన్ని వదలిపెట్టుకొని, దేశాన్ని స్వయంసమృద్ధము సౌభాగ్యవంతం చేయడానికి ప్రభుత్వం సాగిస్తున్న కృషికి తోడ్పడాలి. ప్రభుత్వం సాధించదలచుకొన్న దేమిటో ప్రతిఒక్కరూ అర్థం చేసుకోవాలి" అని కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ విజ్ఞప్తిచేశారు.

కిర్లాస్కర్ విద్యుచ్ఛక్తి కంపెనీ ట్రాన్స్ఫార్మర్ విభాగం తాలూకు విస్తృతిపథకానికి శ్రీ మొరార్జీ యివాళ ప్రారంభోత్సవంచేసూ, "ప్రభుత్వం పోలీసిస్టు సమాజాన్ని స్థాపించాలని సంకల్పించింది; యీ లక్ష్యప్రాప్తికొన్ని చర్యలు తీసుకొన్నది. దేశంలో సంపద బాగా పెరగాలని, ప్రతివ్యక్తి జీవించడానికి కావలసిన కనీస అవసరాలు తీరాలని ప్రభుత్వ సంకల్పం. ఈ సంకల్పం సాధించడానికి ప్రభుత్వంపైన వేసుకున్న యీ బృహత్కార్యంలో ప్రతి ఒక్కరూ యథాశక్తి తోడ్పడాలి" అని ఉద్బోధించారు.

"హింసాపద్ధతులలో గాక, శాంతియుతమైన పద్ధతులలోనే, యీ లక్ష్యాన్ని సాధించాలని ప్రభుత్వం నిశ్చయించుకొన్నది. ఇది కొందరు అనుకొంటున్న దౌర్బల్యమైన పంథా కాదు. ఏ సమస్యలను పరిష్కరించాలనుకొన్నా, మనం ముందు, మనవత్వంతో కూడిన దృక్పథం అవలంబించాలి. ప్రజలు దీన్ని అర్థంచేసుకొని ఆప్రకారం నడుచుకొన్నట్లయితే, అభ్యుదయ పథంలో, పురోగమించగలం తాము సందేహమేమీ లేదు" అని మొరార్జీఅన్నారు.

వ్యక్తి జీవితం సుఖంగా ఉండాలి

"దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించాలని ప్రభుత్వము, ప్రజలు ఆదుర్దాగా ఉన్నారు. సోషలిస్టు సమాజలక్ష్యం అదే. సమాజంలో ప్రతి వ్యక్తి సుఖంగా జీవించాలనే మన అందరి ఆశయం. అటువంటి పరిస్థితులు యేర్పడేట్లు చేయడం ప్రభుత్వ బాధ్యత. సమాజధర్మం. ప్రజలు తమకు యిష్టమైన ప్రభుత్వం యేర్పాటు చేసుకోగలిగారు. దానికి తగ్గట్టు, తమ బాధ్యత లేవో ఎరిగి సంచరించే గుణం గూడా ప్రజలు అలవరచుకోవాలి. ప్రతి వ్యక్తి తనకు తానై పైకి వచ్చే స్వాతంత్ర్యం ఉండాలని, ప్రతి ఒక్కరు తన శక్తి సామర్థ్యాలను పెంపొందించుకొనే అవకాశం ఉండాలని, యిటువంటి వి ఉండేట్లు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ప్రభుత్వ సంకల్పమేమిటో, అందువల్ల కలుగబోయే మేమిటో ప్రతివారు గ్రహించాలి. ప్రభుత్వం తప్పులు చేయవచ్చు. పొరపాటు ప్రణాళికలు వేయవచ్చు; ఆ పొరపాట్లు తప్పులు ఏమిటో ప్రభుత్వానికి బాగా తెలుసు. అయినా తాము చేసుకొన్న ప్రణాళికలను ప్రభుత్వం జయప్రదం చేయగలగాలంటే ప్రభుత్వం ఎదుర్కొంటున్న వస్తువు కష్టాలేమిటో, వాటి లక్ష్యాలకు అవలంబించిన పద్ధతులు ఏమిటివంటివి-యివన్నీ ప్రజలు స్వయంగా అవగాహన చేసుకోవాలి. అభిప్రాయ భేదాలుంటే పర్వాలేదు. కాని అసలు అర్థం చేసుకోకపోవడమే మనకేది ఉంటే చాలకష్టం" అని ఆయన అన్నారు.

దేశంలో దారిద్ర్యాన్ని తొలగించాలంటే ఉత్పత్తి బాగా పెంచి, సమర్థంగా పంచాలని విజ్ఞప్తిచేశారు.

ప్రాతిస్వికరంగంలో పారిశ్రామికులు పరిశ్రమాభివృద్ధి పథకాలను ఎన్నో అమలు జరుపుతుండడం సంతోషంగా ఉందని ప్రస్తుతం దేశం పరపతి స్థితి గడ్డుగా ఉండడం చూచి అయినా పరిశ్రమలలో ప్రతిఒక్కరు సంపదను యిప్పటికన్నా ఎక్కువగా ఉత్పత్తిచేయాలని శ్రీమురార్జీఅన్నారు.

పంచబాణ కల్క
సువర్ణమిశ్రమము. నిస్సత్తువ, పరమలబలహీనత, దడ, బ్లడ్ ప్రజర్, వాతరక్తము, ఆయాసము, మధుమేహము మొదలగు అన్ని వ్యాధులనువారించును. రక్తి పుష్టినిని, గుండెకు బలమును యిచ్చును. మాత్రి దోషములను వారించును. ఆయుర్వేద పద్ధతులపై శాస్త్రీయముగా తయారుకావబడినది 20 రోజుల మందు 40 పొట్లములు. రు. 15-0-0; వి. పి. 1-0-0.
ఇండియన్ మెడిసన్ హౌస్, విజయవాడ-2; ఫోన్ : 818

ఆంధ్రలో శీతజ్వరంవల్ల మరో పలుగురు మృతి

అనంతపురం, హైదరాబాదులలో విద్యాలయాల మూసివేత

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

మద్రాసు, జూన్ 19: శీతజ్వరంవల్ల భీమవరంలో ఇద్దరు, మధిరలో ఇద్దరు మరణించారు. ఇంతవరకూ తెలిసిన సమాచారాన్నిబట్టి ఆంధ్రలో ఈ జ్వరంవల్ల మొత్తం 18 మంది చనిపోయారు. ఈ జ్వరం ఉధృతంవల్ల అనంతపురం, హైదరాబాదు, సికిందరాబాదులలోని విద్యాలయాలను తిరిగి తెరచే తేదీని వాయిదావేశారు. ఆంధ్రప్రభుత్వ సహకార శాఖామంత్రి నవాబ్ మెహ్దీనవాజ్ జంగ్ బహదూర్, ఆంధ్ర ప్రజారోగ్యశాఖా డైరెక్టరు డాక్టర్ సి. యల్. ఆహ్లువాలా, వైద్యశాఖా డైరెక్టరు శ్రీ కె. యన్. రావు శీతజ్వరంతో బాధపడుతున్నారు.

మొన్నటిరోజున భీమవరంలో మరో 80 మందికి ఈజ్వరం వచ్చింది. కొంతమందిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. అనేకమందికి మందులు ఇస్తున్నారు. మొత్తం 112 మందికి ఈ జ్వరం వచ్చినట్లు తెలుస్తోంది. వీరిలో ఇద్దరు మరణించారు. స్థానిక పాఠశాలలను, కళాశాలలను ఈరోజు తెరవలేదు.

మధిరలో

మధిరలో ఈజ్వరం మొన్నటికి రెండువందల మందివరకూ వచ్చింది. వీరిలో ఇద్దరు మరణించారు. ఒకరి ఇంట్లో పెండ్లి సందర్భంగా వచ్చిన వారికి ఇరవై మందికి ఈజ్వరం సోకింది. కొన్ని దుకాణాలను మూసివేశారు. ఉద్యోగులు కూడా ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఇక్కడికి సమీపంలోని శిరిపురంలో ఇప్పటివరకూ 80 మందికి ఈజ్వరం వచ్చినట్లు తెలిసింది.

విద్యాలయాల మూసివేత

హైదరాబాదు, సికిందరాబాదులలోని విద్యాలయాలను జూలై 1 వ తేదీ వరకూ తెరవరాదని నిర్ణయించారు. అంతవరకూ కళాశాలలను కూడా తెరవవద్దని ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని కూడా కోరారు.

అనంతపురంలోని విద్యాలయాలను మరో పదిరోజుల వరకూ తెరవడం లేదు. పట్టణంలో వందలాది మంది జ్వరంతో ఉన్నారు. సుమారు ప్రతి ఇంటిలోనూ ఇద్దరు, ముగ్గురు రోగులున్నారు. తిపాలాఫీసులలో ఉద్యోగులకు జ్వరం సోకడంవల్ల, ఉత్తరాల బట్వాడా ఒక్కమారే జరుగుతోంది.

గుంటూరులో

గుంటూరులో జ్వరం ప్రబలంగా ఉంది. జనరల్ ఆసుపత్రిలో నిన్నవరకూ 175 మందిని చేర్చారు.

విజయనగరంలో

విజయనగరంలో మరో 18 మందికి ఈ జ్వరం వచ్చిందని అధికారులు అంటున్నారు. నగరంలోని వైద్యుల వద్ద నూరు మందికి పైగా మందులు తీసికొంటున్నారని అధికారులు అంటున్నారు. పట్టణంలో సుమారు నాలుగో వంతు కుటుంబాలలో ఈ వ్యాధి వ్యాపించిందని ఒక ప్రముఖ వైద్యుడు అన్నారు. ఈ నెల 17, 18 తేదీలలో తెరవవలసిన పాఠశాలలను జూలై 1 వరకు తెరవరాదని జిల్లా కలెక్టరు ఉత్తర్వు చేశారు.

విజయవాడలో

ప్రభుత్వ ఆసుపత్రిలో నిన్న 21 మంది జ్వరపీడితులను చేర్చారు. నగర వైద్యదళం నగరంలో రెండువందల మందికి మందులనిచ్చారు. సోమవారం వారు రైల్వేఆసుపత్రిలో నూరుమందికి మందులనిచ్చారు. బకింగ్‌హాం తిపాలాఫీసులో మూడువంతుల మందికి ఈజ్వరం సోకింది. అంగవల్ల తిపాలాఫీసులో పనివారిసంఖ్య ఉత్తరాల

(4 వ పుట చూడుడు)

ఖర్చుపై విధించేపన్నులో సర్దుబాట్లు జరుగవచ్చు

కేంద్ర ఆర్థికమంత్రి సూచన

కొత్త పన్నులవల్ల పెట్టుబడులకు నిరుత్సాహం ఉండదని హామీ

కలకత్తా, జూన్ 18: ఖర్చుపై ప్రభుత్వం విధించదలచిన పన్నులో, ఏవో కొన్ని సర్దుబాట్లు జరగవచ్చని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, యివాళ తన పద్దుకు రాయితీ కలిగించిన పారిశ్రామికులకు సూచనగా తెలియజేశారు.

మిగతా కొత్తపన్నులకు సంబంధించిన వివరాల విషయంలోకూడా సర్దుబాట్లకు అవకాశం ఉన్నదని, అయితే యీ పన్నుల స్థూల స్వరూపం లో మార్పేమీ ఉండదని, పార్లమెంటు పరిశీలకసంఘం యీ పన్నుల ప్రతిపాదనలను పరిశీలించే సమయంలో, యీ సర్దుబాట్లవిషయం చూచుకోవచ్చనీ, శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

ఖరీదుఅనేది ఎక్కువ ఉత్పత్తికి వినియోగపడాలనే ప్రధానలక్ష్యంలో మార్పేమీ ఉండదని పరిశ్రమలకు పెట్టుబడులు సమకూరకుండా నిరుత్సాహపరచేదేమీ యీ పన్నులలో లేదని ఆయన స్పష్టంచేశారు.

ప్రభుత్వం చేస్తున్న కృషిలో చేయి కలిపి, దేశాభ్యుదయానికి సహకరించండని, పారిశ్రామికులకు, వర్తక ప్రముఖులకు శ్రీ కృష్ణమాచారి విజ్ఞప్తిచేశారు.

"క్రితం సంవత్సరంగాని, లేదా కడచిన సంవత్సరాన్నర కాలంలోగాని, ప్రాతిస్వికరంగంపట్ల ప్రభుత్వవిధానం యేమీ మారలేదు. ప్రస్తుతం దేశం యెదుర్కొంటున్న కష్టాలకు కారణం, క్రితం రెండుమూడేళ్లుగా ఆర్థికంగా సంభవించిన పరిణామాలే. క్రమేపీ అభివృద్ధి చెందుతూన్న ఆర్థిక వ్యవస్థలో, యేదోరకంగా ద్రవ్యోల్బణం ఉండడం సహజం."

"ఇప్పుడు డబ్బుకు కటకటపడవలసి వస్తున్నదంటే, పెట్టుబడులు పెట్టడం యిదివరకున్నా ఎక్కువగావడమే దీని కారణం." అని ఆర్థిక మంత్రి వివరించారు.

పారిశ్రామికాభివృద్ధి సంతుబడి కుండా తగుచర్యలు తీసుకోవడం అవసరమనీ ఒగిసిపోయిఉన్న పరపతి సౌకర్యాలను పడిలించడానికి రిజర్వు బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొంటూనే ఉన్నవని ఆయన చెప్పారు.

ఏయే పరిస్థితులను, అవసరాలను దృష్టిలో పెట్టుకొని, కొత్తపన్నులను వేయ నిశ్చయించినదీ విశదపరచారు. లక్ష్యసాధనకు సంకల్పించిన మొత్తం

(5 వ పుట చూడుడు)

రిజర్వు బ్యాంకు ఉద్యోగి రాక

హైదరాబాదు జూన్ 18: రిజర్వు బ్యాంకు సహాయ ప్రధానోద్యోగి శ్రీ కె. చరియన్ మదరాసు నుండి ఇవ్వాళ వచ్చారు. వీరు రెండురోజులు వుంటారు.

సమాజ వికాస ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

ఈ 29 నవివిధ రాష్ట్రాల ఆరోగ్యమంత్రులచర్చ

న్యూఢిల్లీ, జూన్ 18: వివిధ రాష్ట్రాల ఆరోగ్య శాఖల మంత్రులు, ఆ శాఖల కార్యదర్శులు ఈ నెల 29 వ యిక్కడ సమావేశమై, యిదివరకు ప్రారంభించిన ఆరోగ్య పథకాలు ఎంతమటుకు సాగాయో సమీక్షిస్తారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని ఆరోగ్య పథకాల విషయం పరిశీలిస్తారు.

సమాజ వికాస కార్యక్రమాలు అనులు జరుగుతున్న ప్రాంతాలలోను జాతీయ విస్తరణ కార్యక్రమాలు అనులు జరుగుతున్న ప్రాంతాలలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి కుటుంబనియంత్రణం దేశీయ వైద్య విధానాలను ప్రోత్సహించడం నీటిపరిపుష్టాల పథకాలను యీ మొదలైనవాటిని గురించి వీరు యీ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తారు.

కేంద్రంఇచ్చే ఆర్థిక సహాయానికి షరతులుగురించి, దాయాలు, సర్చులు మంత్రిసానులు, హెల్త్‌విజిటర్లు ఈ మొదలైనవారికి శిక్షణ కార్యక్రమాలను గురించి కూడా వీరు చర్చిస్తారు. ఈ శిక్షణ కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వాలు కూడా నిర్వహిస్తాయి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, సమాజవికాస ప్రాంతాలలోను, జాతీయవిస్తరణ ప్రాంతాలలోనూ, మూడువేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను యేర్పాటు

(5 వ పుట చూడుడు)

ఓవర్సీర్స్ కోర్సు
ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షు అయినా కాకున్నా, మద్రాసు, ఆంధ్ర ప్రభుత్వముల సివిల్ ఇంజనీరింగ్ టెక్నికల్ పరీక్షులకు వెళ్లుటకు, ఓరల్ లేక పోస్టల్ విద్యార్థులుగా చేరి చదువవచ్చును. పోస్టల్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ క్లాసులకు గలదు. హాస్టలున్నది. ఎం. ఓ. ద్వారా రు. 1/- Principal, Madras College of Engineering, 97, Swaminaicken Street, Chintadripet, Madras-2. వారికి పంపి, ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారము పొందవచ్చును. మీ పేరు, అడ్రసుస్పష్టముగా కూపనులో వ్రాయవలెను.
సి. జి. బిందు మాధవరావు, బి. ఎస్. సి; బి. ఇ; ఏ. ఎం. ఐ. ఇ; (ఇండియా) ప్రిన్సిపాల్
కాలేజి 24-6-1957 ప్రారంభము.

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
సిటీ టెక్నికల్ కాలేజి, ఏలూరు రోడ్డు-విజయవాడ-3.
(ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమముగ స్థాపింపబడిన సంస్థ) స్థాపితము:1951
ఎస్. ఎస్. ఎల్. సి. గాని, మెట్రిక్యులేటుగాని (ప్యాస్ అయినా - తప్పిపోయినా) ఈ కోర్సు స్వయముగా గాని, పోస్టుద్వారా గాని, ప్రాక్టికల్స్‌తో పాటు చదువవచ్చును. గవర్నమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి గవర్నమెంటులో గాని, యితర సంస్థలలోగాని నెలకు రు. 100/- నుండి రు. 230/-ల వరకు సంపాదించగలరు. ప్యాసయిన వారికి ఉద్యోగములు సంపాదించుకొనుటలో కాలేజీ గ్యారంటీగా సహాయపడును. మా కాలేజీలో చదివి ప్యాసయిన విద్యార్థులు 100 కి 95 మంది ఉద్యోగముల నలోన్నారు. గొప్ప విద్యార్హత గలిగి అనుభవజ్ఞులైన యింజనీర్లు ఈ సంస్థలో పనిచేయుచున్నారు. ప్రాస్పెక్టస్, అడ్మిషను ఫారములకు రు. 1/- ఎం. ఓ. పంపవలెను. కాలేజి 15-6-57 తేదీన ప్రారంభమైనది.
తాతినేని సూర్యనారాయణరావు, పి. ఇ. ఏ. ఎం. ఐ. ఇ.
మా సంస్థ బ్రాంచి గుంటూరులో ఈ సంవత్సరము నుండి ప్రారంభించుచున్నాము.

...శాఖ,

...గు ఇన్‌స్టిట్యూషనుల ...ప్రవేశములు.

...పై శాఖ యాజమాన్యములో ...ప్రవేశము పొందగోరువారి ...చిన ఫారములో దరఖాస్తులు ...ట్యూషనులు 1-7-1957 నుండి

...ట్యూటులకు, తిరుపతిలోని పాలి ...తర పాలిటెక్నిక్కులన్నింటికి, ...శదరఖాస్తులు పంపుకొనవలెను. ...ఇంజనీరింగు కాలేజి, ప్రిన్సిపాలు ...తములోని ఇన్‌స్టిట్యూషనులలో ...మెంటు టెక్నికల్ కాలేజి ప్రిన్సి ...ఖించిన దరఖాస్తుఫారము 1తికి 0-50 ...రమునకై వ్రాయు దరఖాస్తువెంట స్వంత ...పల స్టాంపులు అంటించిన 9" × 4" కొలతల ...వ్రాసి తెప్పించుకొనవచ్చును. దరఖాస్తుఫారము ...పి, ఎం. ఓ. రసీదును దరఖాస్తుకు జంటింపవలెను.

న్యూఢిల్లీ, జూన్ 17: స్వకా యొక్క ఆఫీసు కొంటరులో పెట్టించవలెను. పరిపాలనలోపెట్టుట. పోస్టు స్టాంపులు అంగీకరింపబడవు. పై విధముగా క్రమంగా ...డానికి భా... దరఖాస్తులు గమనింపబడవు. ఒకదఫా పెట్టించిన ఫారము ఖరీదు తిరుగా ...యివ్వబడదు.

3. ఇన్‌స్టిట్యూషనుపేర్లు, బోధించు కోర్సులు, అవసరమైన విద్యా యోగ్యతలు:—

(ఎ) ఆంధ్ర రీజియన్

(1) ఆంధ్ర పాలిటెక్నిక్, కాకినాడ.
- (ఎ) ఆటోమొబైలు ఇంజనీరింగు (8 సం॥లు)
- (బి) సివిల్ ఇంజనీరింగు (,,)
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (,,)
- (డి) ఫిషరీస్ టెక్నాలజీ & నేవిగేషన్ (,,)
- (ఇ) మెకానికల్ ఇంజనీరింగ్ (,,)
- (ఎఫ్) రేడియో ఇంజనీరింగు (,,)

(2) పుయ్యూరు పాలిటెక్నిక్, పుయ్యూరు.
(3) విశాఖపట్నం పాలిటెక్నిక్, విశాఖపట్నం.
(4) తిరుపతి పాలిటెక్నిక్, తిరుపతి.
- (ఎ) సివిల్ ఇంజనీరింగ్ (8 సం॥లు)
- (బి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ (8 సం॥లు)
- (సి) మెకానికల్ ఇంజనీరింగ్ (8 సం॥లు)

(5) కాకినాడ ఇంజనీరింగ్ కాలేజికి అనుబంధమైన పాలిటెక్నిక్.
(6) అనంతపూరు ఇంజనీరింగు కాలేజికి అనుబంధమైన పాలిటెక్నిక్.
(7) మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, గూడూరు.
- మైనింగ్ ఇంజనీరింగ్ (8 సం॥లు)

ప్రవేశార్హతలు

(ఎ) ఆటోమొబైల్ ఇంజనీరింగ్.
(బి) సివిల్ ఇంజనీరింగ్.
(సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్.
(డి) మెకానికల్ ఇంజనీరింగ్.
(ఇ) రేడియో ఇంజనీరింగ్.
(ఎఫ్) మైనింగ్ ఇంజనీరింగ్.

(ఎ) 1950 సం॥లోను లేక అంతకు ముందుగాను చదివినవారి విషయములో లెఖలు, ఫిజిక్సు లేక కెమిస్ట్రీ ఆప్షనల్ సబ్జక్టుగా యూనివర్సిటీ కోర్సులకుగాని లేక పబ్లిక్ సర్వీసు పరీక్షకుగాని అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష కావలెను.

లేక

(బి) 1951 సం॥రంలో పరీక్ష అయిన వారి విషయములో ఆకడెమిక్ కోర్సు లేక ప్రీ టెక్నలాజికల్ కోర్సు యెన్నుకొని ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయి, యూనివర్సిటీ కోర్సులలో ప్రవేశము పొందు అర్హతగలవారు.

లేక

(సి) 1952 సం॥లోగాని ఆ తరువాత గాని, ఎకడెమిక్ కోర్సు లేక ప్రీ టెక్నలాజికల్ కోర్సు లేక కాంపోజిట్ మాథమేటిక్స్‌తో ప్రీ టెక్నలాజికల్ కోర్సు ఎన్నుకొని ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష అయి యూనివర్సిటీ కోర్సులదువుటకు అర్హత కలిగినవారు.

ఇంటర్మీడియెట్‌లో III వ పార్టులో మేథమెటిక్స్, ఫిజిక్సు, కెమిస్ట్రీ ఎన్నుకొని పరీక్ష అయినవారికి కొంత ప్రాధాన్యత ప్రవేశసమయమున చూపబడును.

4. వయోపరిమితులు:—అభ్యర్థులు 15 సం॥లు పూర్తి వయస్సు, 12 సం॥ల లోపు వయస్సు 1-7-1957 తేదీనాటికి పొందియుండవలెను. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, మరియు వెనుకబడినజాతులు వీరికి గరిష్ఠవయోపరిమితి ఒక సం॥ తగ్గింపబడును.

5. ట్యూషన్ ఫీజు:—సం॥నకు రు. 72/- రెండుదఫాలుగా సమానమొత్తములలో చెల్లింప వచ్చును. కాషన్‌ఫీజు, స్పోర్టుఫీజు, వగైరాలు అదనము.

6. స్కాలర్‌షిప్పులు, స్టయిఫెండ్లు:—అర్హతగల కొందరు విద్యార్థులకు మాత్రము. కొన్ని స్కాలర్‌షిప్పులు గలవు. ఆయా ఇన్‌స్టిట్యూషనులలో ప్రవేశము పొందిన తరువాత వీనికి దరఖాస్తులు చేయవలెను.

(బి) ఫిషరీస్ టెక్నాలజీ అండ్ నేవిగేషన్.

(1) గవర్నమెంటు టెక్నికల్ కాలేజి, హైదరాబాదు.
- (ఎ) ఆటోమొబైల్ ఇంజనీరింగు (8 సం॥లు)
- (బి) సివిల్ ఇంజనీరింగు (,,)
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (,,)
- (డి) మెకానికల్ ఇంజనీరింగు (,,)
- (ఇ) టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగు (,,)

(2) పాలిటెక్నిక్-వరంగల్లు — సివిల్ ఇంజనీరింగ్ (,,)
(3) మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్త గూడెం — మైనింగ్ ఇంజనీరింగ్ (,,)

ప్రవేశార్హతలు:

మెట్రిక్యులేషన్ లేక లెఖలు లేక సైన్సు ఆప్షనల్సు సబ్జక్టులుగా హైస్. ఎస్. సి. లేక హైస్. ఎస్. సి. (టెక్నాలజి)లలో పరీక్ష అయివుండవలెను.

8. వయోపరిమితి: కనీసపరిమితి:— 1-7-1957 నాటికి 15 సం॥లు పూర్తిఅయి వుండవలెను. గరిష్ఠ పరిమితి: కాని 1-7-57 నాటికి 21 సం॥లు పూర్తి అయియుండరాదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతులవారికి గరిష్ఠవయోపరిమితి ఒక సం॥ తగ్గింపబడును.

9. ట్యూషన్ ఫీజు: నెలకు 6/-; కాషన్ ఫీజు, స్పోర్టు ఫీజు, వగైరా అదనము.

10. స్కాలర్ షిప్పులు, స్టయిఫెండులు, బర్సరీస్: కొద్ది స్కాలర్ షిప్పులు, స్టయిఫెండులు, రోఖసహాయం అర్హతగల కొద్దిమంది విద్యార్థులకు లభించును.

11. ఆయా ప్రాంతములలో నివసించువారు ఆయా ప్రాంతములలోని ఇన్‌స్టిట్యూషనులకే దరఖాస్తులు పంపవలెను.

షరా:— ఆంధ్రప్రదేశ్ యేర్పడినందున రెండు ప్రాంతములకు ట్రాన్సు ఫర్లు అయిన ప్రభుత్వోద్యోగుల తాలూకువారు తాము ప్రస్తుతమున్న ప్రాంతము నకే దరఖాస్తు చేయవచ్చును. అట్టి పరిస్థితిలో ఆ ఉద్యోగి పనిచేయు ఆఫీసు అధికారిద్వారా ఆ మార్పు విషయము ధృవపరుస్తు పొందిన సర్టిఫికేటును జాబితాలు చేయవలెను.

(సి. వి. డి. మూర్తి)
డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేయినింగు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

సహకార పద్ధతిచే సోషలిజం సాధించాలి

బలాత్కారం ఏమాత్రమూ తగదని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 17: సోషలిజం సాధించడానికి రష్యా అనుసరించిన బలప్రయోగం, బలాత్కారపు పద్ధతులను మనం అనుసరించలేమని, ప్రజల సమ్మతి సహకారం ద్వారానే సోషలిజం సాధించడం ఉత్తమపద్ధతి అని ప్రధాన మంత్రి నెహ్రూ స్పష్టంచేశారు.

ఇటీవల ఢిల్లీలో, కాంగ్రెసు పార్టీకి చెందిన మహిళా శాసనసభ్యుల సమావేశంలో శ్రీ నెహ్రూ యీ విషయంపై చేసిన ఉపన్యాసాన్ని ఆ. భా. కాంగ్రెస్ ఎకనమిక్ రివ్యూ పత్రిక యిప్పుడు ప్రచురించింది. ఇటువంటి బలాత్కారపు పద్ధతులనే మనమూ అనుసరిస్తే దేశంలో విప్లవం లేచ్చిపెట్టుకొనడమే అవుతుందని నెహ్రూ హెచ్చరించారు.

"చర్చలద్వారా, శాసనాలద్వారా సోషలిజం సాధించడమంటే ఎక్కువ కాలం పట్టేమాట నిజమే. అయినా సరే, యీ పద్ధతిన పురోగమించడము మంచిదని, యిది మనకు ప్రధానమయినదని, మనం విశ్వసించాం. కాబట్టి యీవిధంగా మనం క్రమేపీ సోషలిజం లక్ష్యంవైపు సాగివెడతాము. ఆ విశ్వాసంతోనే యీవత్తు జవాన్ని కూడ మనతో కలుపుకొని వెడతాము. ప్రజలు తమంత తాము ఆలోచించుకొని ఆత్మ విశ్వాసం కుదుర్చుకొనేట్లు చేయాలన్నదే మన లక్ష్యం" అని నెహ్రూఅన్నారు.

"సోషలిజం అనేది ప్రజల మనస్సులోకి, హృదయాలలోకి చొచ్చుకొనిపోవాలి. అలాంటి భావాన్ని వాళ్లలో చొప్పించలేక పోయినట్లయితే, అన్యోన్య సహకారంతో పనిచేసే శక్తిని పెంపొందించలేక పైపెచ్చు యితరులకు హాని చేయాలని ప్రయత్నిస్తే అది సోషలిజం కాదు. మరొకటి.

"అసలు సమస్యల్లా, ప్రజల మనస్సులలో పరివర్తన లేవడం ఎలా అన్నది. పోటాపోటీలు అన్న ఆలోచనలు మాని, సహకారం వల్ల జరిగే ప్రయోజనాల సంగతి చూడాలి. ప్రజల మనస్సులలో పరివర్తన అనేది ఆకస్మికంగా లేదేమో. ఇవాళ మనపిల్లలకు ఏవో పెద్దధర్మసిద్ధాంతాలు బోధిస్తున్నాం. కాని వాస్తవజీవితంలో ఒకళ్లనొకళ్లు పాడుచేసుకునేంత స్పర్ధ, పోటీలు కన్పిస్తే, పిల్లల మనస్సుపై రెండు అభిప్రాయాలు హత్తుకొంటాయి"

"ఇలా ఇతర్ల దెబ్బతీసి పైకి రావాలనే పోటీ, ధనికవాద సంఘంలో సహజంగా ఉంటుంది. అది ఆసంఘానికి అవసరం. మనకు ఇతరులతో కలసిమెలసి అన్యోన్య సహకారంతో పనిచేయక, మనం కూడా పోటీలకు పాల్పడితే, ఎంత మంచి శాసనాలు చేసినా సోషలిజం సాధించడమన్నది అసాధ్యమౌతుంది."

రష్యా అనుసరించిన పద్ధతులు

రష్యాలో సోషలిజం సాధనకు అనుసరించిన పద్ధతులు గురించి చెబుతూ నెహ్రూ యిలా అన్నారు.

"ఇక్కడ మనం వ్యవహరించాల్సింది మనుష్యులతోగాని, ఇనుము ఉక్కులాంటి జడపదార్థాలతోగాదు. మనకు ఉదాహరణగా రష్యాను తీసుకొని చూడండి. తమ ప్రజలకు మంచి చేయాలని పదుద్దేశ్యంతోనే శక్తి వంచన లేకుండా శ్రమ చేశారు. ఈ ఉద్దేశ్యం నెరవేర్చుకోడానికి, బలప్రయోగం చేశారు. బలాత్కారపు పద్ధతులను అనుసరించారు. రైతులకు తమ భూములు వదలుకోవాలని లేకపోయినా, వాళ్ళ భూములను బలాత్కారంగా గుంజుకొని, సమష్టి క్షేత్రాలను యేర్పాటుచేశారు. కనుక సమష్టి క్షేత్రాలనేవి యీ విధంగా బలవంతంగా యేర్పాటు చేయబడినవే. ఏ చేసినా కొద్దో గొప్పో బలాత్కారమనేది ఉంటుంది నిజమే కాని క్రమేపీ, ప్రజలు అటువంటి బలాత్కారాన్నైనా అంగీకరిస్తారు, ఇప్పుడు మన హిందూధర్మ శాసనాన్ని తీసుకోండి ఏవో కొన్నిమార్పులు మనం చేశాం. కొందరు యీమార్పులు అంగీకరించారనలేం. అయినా ఏదో బలవంతాన ఒక శాసనాన్ని మనం నెత్తిన రుద్దామని ఎవరూ చెప్పలేరు.

"మార్క్సు తరువాత కడచిన యీ 100 యేళ్ళలోను ప్రపంచం యెంతో మార్పు చెందిందన్న సంగతి మనం గుర్తుంచుకోవాలి. 100 ఏళ్ళ క్రితం మార్క్సు చెప్పింది యివాళ వేదాతరంలా పాటించడంలోనే అసలు చిక్కంతా ఉంది. మన కమ్యూనిస్టు మిత్రులు తెగమాట్లాడుతారు. వాళ్ళు చెప్పేవి కొన్ని బాగున్నా అనేక విషయాల్లో గ్రుడ్డిగా నడుస్తారు. "ఈ దేశంలో ధనికుల సంపద, వాళ్లి ఫ్యాక్టరీలు స్వాధీనం చేసుకొని, వాటిని ఎందుకు పంచకూడదు అని కొందరు అంటారు. ఇలా చేస్తే ఏదో కొంత మినుకు డబ్బు చేకూరవచ్చు. కాని యీ పనివల్ల దేశం ఉత్పత్తి వ్యవహారం అంతా తలక్రిందులై, యిప్పుడు మనం ఉత్పత్తిచేసే వస్తువులుకూడా కరువైపోయే ప్రమాదం ఉంది. ఇదంతా ఒక కల్లోలానికి, దివాలా తనానికి దారి తీస్తుంది. ఒక్క విషయం గమనించాలి. దేశంలో సంపద అనేది ఒక్కచోట కుప్పపోసి ఉంచినది కాదు. సంవత్సరం సంవత్సరం సంపద అనేది దేశంలో ఉత్పత్తి అవుతుంది. మన దేశంలో లభించే సంపద అంతా న్యాయంగా పంచినట్లయితే, మన ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింటుంది. 1947-లో పంజాబులో కల్లోలంవల్ల, మన వ్యవసాయోత్పత్తి చాలా తగ్గిపోయింది. రాంజేళ్ళదాకా ఆ స్థితిఅలాగే ఉంది. ఇలాంటివాటికి మనం ఒడిగట్టలేం."

ఉత్పత్తి పెంచాలి

"కాబట్టి సోషలిజం గురించి మనం మాట్లాడుతున్నామంటే దాని అర్థం దేశంలో ఉత్పత్తి పెరగాలనే. అన్నింటికన్నా ముఖ్యమైంది తిండి, బట్ట గృహవసతి.

"విద్య నేర్చుకొనే అవకాశం ప్రతి ఒక్కనికీ ఉండాలి; తన ఆరోగ్యాన్ని తను కాపాడుకొనే పరుపాయం ప్రతి వారికీ ఉండాలి. ప్రతి పౌరునికీ పని చూపించాలి."

"ఇప్పుడు మన మొక సందిగ్ధావస్థలో పడ్డాం. మనం ఉత్పత్తిచేసేది మన ప్రజలకు సరిపోవడంలేదు. కాబట్టి మనం మన అవసరాలకు మించి ఉత్పత్తి చేయలేకపోతే, పురోగమించడం ఎలా సాధ్యమవుతుంది. ఈ విషమచక్రంనుంచి బయటపడాలి. కొంత కాలం పాటు మనం మన అవసరాలు తగ్గించుకొని పొదుపు అనుసరించాలి. ఇవాళ మనం నెత్తిన పెద్ద బరువు ఎత్తుకొన్నప్పటికి, యిందువల్ల ముందు తరాలవారికి ఎంతో మేలు కలుగజేసినవారమవుతామన్న సంగతి గ్రహించాలి."

ఇవాళ మనం నిర్మించుకొంటున్న పెద్ద పెద్ద పరిశ్రమలు ప్రాజెక్టులు వీటి ఫలితం యిప్పుడప్పుడే మనకు అనుభవంలోకి రాదు. కొన్నేళ్ళు గడవాలి. ఫలితం చేతికిరావడం మొదలైందంటే మనకష్టాలు చాలా మటుకు తగ్గినట్లే, అప్పుడు మనఖర్చుకు మించిన రాబడి వస్తుంది. జనసామాన్యం లాభం పొందుతుంది. దేశం సుఖసౌభాగ్యాలతో నిండాలి.

తెలంగాణా ప్రాంతము

7. ఇన్‌స్టిట్యూషన్‌లపేర్లు, బోధించుకోర్సులు, కావలసిన యోగ్యతలు.

(1) గవర్నమెంటు టెక్నికల్ కాలేజి, హైదరాబాదు.
- (ఎ) ఆటోమొబైల్ ఇంజనీరింగు (8 సం॥లు)
- (బి) సివిల్ ఇంజనీరింగు (,,)
- (సి) ఎలెక్ట్రికల్ ఇంజనీరింగు (,,)
- (డి) మెకానికల్ ఇంజనీరింగు (,,)
- (ఇ) టెలికమ్యూనికేషన్ ఇంజనీరింగు (,,)

(2) పాలిటెక్నిక్-వరంగల్లు — సివిల్ ఇంజనీరింగ్ (,,)
(3) మైనింగ్ ఇన్‌స్టిట్యూట్, కొత్త గూడెం — మైనింగ్ ఇంజనీరింగ్ (,,)

ప్రవేశార్హతలు:

మెట్రిక్యులేషన్ లేక లెఖలు లేక సైన్సు ఆప్షనల్సు సబ్జక్టులుగా హైస్. ఎస్. సి. లేక హైస్. ఎస్. సి. (టెక్నాలజి)లలో పరీక్ష అయివుండవలెను.

8. వయోపరిమితి: కనీసపరిమితి:— 1-7-1957 నాటికి 15 సం॥లు పూర్తిఅయి వుండవలెను. గరిష్ఠ పరిమితి: కాని 1-7-57 నాటికి 21 సం॥లు పూర్తి అయియుండరాదు. షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు వెనుకబడిన తరగతులవారికి గరిష్ఠవయోపరిమితి ఒక సం॥ తగ్గింపబడును.

9. ట్యూషన్ ఫీజు: నెలకు 6/-; కాషన్ ఫీజు, స్పోర్టు ఫీజు, వగైరా అదనము.

10. స్కాలర్ షిప్పులు, స్టయిఫెండులు, బర్సరీస్: కొద్ది స్కాలర్ షిప్పులు, స్టయిఫెండులు, రోఖసహాయం అర్హతగల కొద్దిమంది విద్యార్థులకు లభించును.

11. ఆయా ప్రాంతములలో నివసించువారు ఆయా ప్రాంతములలోని ఇన్‌స్టిట్యూషనులకే దరఖాస్తులు పంపవలెను.

షరా:— ఆంధ్రప్రదేశ్ యేర్పడినందున రెండు ప్రాంతములకు ట్రాన్సు ఫర్లు అయిన ప్రభుత్వోద్యోగుల తాలూకువారు తాము ప్రస్తుతమున్న ప్రాంతము నకే దరఖాస్తు చేయవచ్చును. అట్టి పరిస్థితిలో ఆ ఉద్యోగి పనిచేయు ఆఫీసు అధికారిద్వారా ఆ మార్పు విషయము ధృవపరుస్తు పొందిన సర్టిఫికేటును జాబితాలు చేయవలెను.

(సి. వి. డి. మూర్తి)
డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రేయినింగు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

క్రీడారంగం:

235 పరుగులతో సస్సెక్స్‌పై వెస్ట్ ఇండీస్ గెలుపు

వెలంటీన్ 64 పరుగులకు 6 వికెట్లు: అస్గరాలీ 99 పరుగులు

హవ్, జూన్ 18: వెస్ట్‌ఇండీస్ జట్టు ఈ రోజున 235 పరుగుల తేడాతో సస్సెక్స్‌ను ఓడించారు. సస్సెక్స్ రెండవ యిన్నింగ్సులో వెస్ట్ ఇండీస్ బౌలర్ వెలంటీన్ 64 పరుగులకు 6 వికెట్లు తీసుకొని తన జట్టు గెలుపొందడానికి తోడ్పడ్డారు. సస్సెక్స్ జట్టు రెండవ ఇన్నింగ్సులో 146 పరుగులుమాత్రం చేయగలిగారు. కెంట్ ఆటలాడు డాస్ స్మిత్ 9 పరుగులకు అవుటు అయ్యాడు. లెన్‌హామ్ 44 పరుగులు, పోర్మన్ 36 పరుగులు చేశారు.

వెస్ట్‌ఇండీస్ రెండవ ఇన్నింగ్సులో గంట్యూమ్ 75 పరుగులు, అస్గరాలీ 99 పరుగులు, సోబర్స్ (నాట్ అవుటు) 52 పరుగులు, సి. స్మిత్ 50 పరుగులు చేశారు.

స్కోరు వివరాలు: వెస్ట్‌ఇండీస్— మొదటి ఇన్నింగ్స్: 8 వికెట్ల నష్టానికి 358 పరుగులు చేసి ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు. సస్సెక్స్: మొదటి ఇన్నింగ్స్—256. వెస్ట్ ఇండీస్— రెండవ ఇన్నింగ్స్: 8 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసి ఇన్నింగ్స్ ముగిసినట్లు ప్రకటించారు. సస్సెక్స్— రెండవ ఇన్నింగ్సు: 146.

గురువారంనాడు లార్డ్సు మైదానంలో ప్రారంభం అయ్యే రెండవ టెస్ట్ పోటీకి ఇంగ్లండు ఎన్నిక సంఘం వారు టాటర్ సాక్సు "స్టాండ్ బై"గా ఎన్నుకొన్నారు.

వింబుల్‌డన్

హెహాడ్, కుమారి గిబ్సన్ ప్రథములుగా ఎన్నిక

లండన్, జూన్ 18: వింబుల్‌డన్ లాన్ టెన్నిస్ టూర్నమెంటు చరిత్రలో మొదటి పర్యాయం స్త్రీల సింగిల్స్ పోటీలలో పాల్గొనే వారిలో ఒకనీగ్రో బాలిక ప్రథమురాలుగా ఎన్నికైనది. ఆమె కుమారి ఆల్థీ గిబ్సన్. క్రిందటి ఏడాది ఈ ఛాంపియన్ షిప్ గెలుపొందిన షర్లీ ఫ్రై ఈ ఏడాది పోటీలలో పాల్గొనడం లేదని ప్రకటించారు.

పురుషుల పోటీలలో పాల్గొనే వారిలో మొదటి వాడుగా ఆస్ట్రేలియా ఆటగాడు ఎల్. ఎ. హార్డ్ ఎన్నికైనారు.

ఆయా పోటీలలో పాల్గొనే వారిలో ఉత్తములుగా ఈ దిగువ సూచించిన వారు ఎన్నికైనారు.

పురుషుల సింగిల్స్: 1. ఎల్. ఎ. హార్డ్, 2. ఎ. కూపర్ (ఆస్ట్రేలియా) 3. హెచ్. రిఛర్డసన్ (సంయుక్త రాష్ట్రాలు) 4. ఎస్. జే విడ్సన్ (స్వీడన్) 5. ఎస్. ఫ్రెజర్ (ఆస్ట్రేలియా) 6. వి. సేమస్ (సంయుక్త రాష్ట్రాలు, 7. హెచ్. ప్లామ్ (సంయుక్త రాష్ట్రాలు) 8. ఎమ్. జి. రోజ్ (ఆస్ట్రేలియా).

స్త్రీల సింగిల్స్: 1. కుమారి ఆల్థీ గిబ్సన్ (సంయుక్త రాష్ట్రాలు) 2. కుమారి లూయీ — బ్రా, (సంయుక్త రాష్ట్రాలు) 3. కుమారిమర్లీ బ్లూమర్ (బ్రిటన్). 4. శ్రీమతి డరోతీ హెడ్ (సంయుక్త రాష్ట్రాలు) 5. కుమారి డార్లీన్ హార్డ్ (సంయుక్త రాష్ట్రాలు). 6. శ్రీమతి థెల్మాలాంగ్ (ఆస్ట్రేలియా). 7. కుమారి ఏంజెలా మార్టిమర్ (బ్రిటన్). 8. శ్రీమతి పేరో పూకెజోవా (చెకోస్లావాకియా).

పురుషుల డబుల్స్: 1. ఫ్రేజర్, హార్డ్. 2. రిఛర్డ్‌సన్, సేమస్. 3. కూపర్, అండర్సన్. 4. ఎస్. పయత్రాంజలి, ఒ. సిరోలా (ఇటలీ).

స్త్రీల డబుల్స్: 1. కుమారి గిబ్సన్ కుమారి హార్డ్. 2. శ్రీమతి లాంగ్, శ్రీమతి మేరీ బాటన్ (ఆస్ట్రేలియా). 3. కుమారి ఏన్ మిల్కాక్, కుమారి పాట్‌వార్డ్ (బ్రిటన్). 4. కుమారి యోలా రామిరెజ్, కుమారి రోజా మేరియా రీస్ (మెక్సికో,

మిక్సెడ్ డబుల్స్: 1. సేమస్, కుమారి బ్రా. 2. ఫ్రేజర్, కుమారి గిబ్సన్. 3. జె. జావోర్ స్కీ, శ్రీమతి లూజెజోవా (చెకోస్లావాకియా). 4. గోజ్, కుమారి వార్డ్.

టూర్నమెంటు 'డ్రా' లు వేస్తారు. ఛాంపియన్‌షిప్స్ ఈ నెల 24 నుంచి జూలై 6 వ తేదీ వరకు జరుగుతాయి.

గోల్ఫ్ ఫైనల్

విజయనగరం రాజకుమార్ విజయం

మద్రాసు, జూన్ 18: మద్రాసు జింఖానా క్లబ్ నిర్వహించిన సీనియర్ కప్ నాన్ అవుట్ గోల్ఫ్ టూర్నమెంటు ఫైనల్‌లో విజయనగరం రాజకుమార్ 4, 5 స్కోరుతో కె. టి. చేకర్‌ను ఓడించారు.

హాకీ ఫైనల్ డ్రా

మద్రాసు, జూన్ 19: ఇన్విటేషన్ హాకీ టూర్నమెంటు ఫైనల్‌లో కేంద్ర రైల్వేజట్టుకు, మద్రాసు రాష్ట్ర హాకీ సంఘం జట్టుకు గతసాయంకాలం జరిగిన పోటీ డ్రా అయినది. ఉభయపక్షాల వారు గోలుచేయలేదు.

శిక్షణ కేంద్రం స్థాపించే సూచన

హైదరాబాదు, జూన్ 18: ఫుట్‌బాల్ ఆటలో ప్రావీణ్యం సంపాదించ గోరేవారికి తగు శిక్షణ గరపేనిమిత్తం హైదరాబాదు ఫుట్‌బాల్ సంఘం ఇక్కడ ఒక కేంద్రం నెలకొల్పనున్నది. ఈ శిక్షణకేంద్రం శాశ్వతంగా ఉంటుంది.

భారత ఒలింపిక్ జట్టు శిక్షకుడు, హైదరాబాదు సంఘ కార్యదర్శి అయిన శ్రీ ఎస్. ఎ. రహీం ఈ కేంద్ర స్థాపనకు ఒక పథకం, పాఠ్యక్రమము తయారుచేశారు. వీటిని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య ఆమోదించవలసి ఉంటుంది. రాజకుమారి అమృతకౌర్ శిక్షణ కార్యక్రమంక్రింద ఈ కేంద్రానికి ఆర్థికసహాయం లభించేటట్లు చేయడానికి కృషి జరుగుతుంది.

బ్రిటన్‌లో ఉన్న శిక్షణ కేంద్రాల పద్ధతిపై ఇక్కడి శిక్షణకేంద్రం కూడా నిర్వహించడం జరుగుతుందని శ్రీ రహీం చెప్పారు. రాష్ట్రంలో ఫుట్‌బాల్ అభిమానులు గుర్తించిన శిక్షకులు దాదాపు 20 మందిఉన్నారు. కేంద్ర నిర్వహణకు వారిని నియమించడం జరుగుతుంది. ప్రతి ఏడాది మామూలుగా ఫుట్‌బాల్ టూర్నమెంటు జరిగే కాలానికి ముందు కాని, తరువాత కాని శిక్షణ గరపే ఏర్పాటు చేస్తారు.

దర్బార్ జాలీ క్లబ్ ప్రారంభం

ఆరుగొలను, జూన్ 16: కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్‌లో రేపల్లె పంచాయతి అధ్యక్షులు శ్రీ అల్లాబక్స్ చౌదరి నిన్న దర్బార్ జాలీ క్లబ్‌కు ప్రారంభోత్సవం జరిపారు. పరిసర గ్రామాల నుంచి ఆటలలో ఆసక్తి ఉన్నవారు పుట్ ప్రారంభోత్సవానికి హాజరైనారు. క్లబ్ అధ్యక్షులుగా శ్రీ కుమ్మల పిచ్చయ్య చౌదరి ఎన్నికైనారు.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 19:

బంగారు వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1-కి ఎడ్వర్డుబొమ్మ సేల్సుటాక్సుతో పవర్ రు. 71.00
పేట్లాబంగారం తులం రు. 107.62
మూసా బంగారం తులం రు. 106.00
సీమవెండి తులం 100 కి రెడి 185.25
చిల్లర ధర రు. 1.91

వేరుశనగ

(551 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడ్డంగులు మెషిన్ సేల్సుటాక్సుతో పవర్ డిసెంబరు రు. 160-165
వేరుశనగనూనె ఎక్సుపెల్లర్ బిలో % పౌ.) రెడి చిల్లర ధర 884.00
50 టెంకాయనూనె (37½ పౌనులు సేల్సుటాక్సు అదనం, అంబుమార్కు రు. 80.00
ఎం. ఎస్. బ్రాండ్ డబ్బా 80.80
రాజా రు. 80.25

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ.) రు. 855.00

పంచదార

సేలం లోటస్ క్యాన్ (37½ పౌ) 28.00
ప్యానిస్ (2 అందరు) 107.58

న్యూయార్క్ దూది

అక్టోబరు వాయిదా ధరలు

న్యూయార్క్, జూన్ 18: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు పెండింగా ఉన్నవి:

నేటి ప్రారంభి ధర	34.80
నేటి ముగింపు ధర	34.65

ఆకాశవాణి

శుక్రవారం, జూన్ 21

హైదరాబాద్

411 మీటర్లు (730 కిలో సై.)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగున వా. 7-15 భక్తి (శ్రీరామశాస్త్రి) (పిల్లా) 7-45 కన్నడమున వా. 8 ఆంగ్లమున వా. 8-15 హిందీలో వా. 8-30 అబిద్ హుసేన్ ఖాన్ 8-45 అహ్మద్ రషీద్: ఘజల్.

మ॥ 12-30 భజన్ మాలా 12-50 మరాఠీలో వా. 1 స్త్రీ పంపార్ 1-45 సారంగి 1-50 తెలుగున వా.

సా॥ 5-30 టి. ఎస్. కారాదేవి: భజన్ 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వా. 6-15 ఘజల్ 6-30 మోయినుద్దీన్: సారంగి 6-30 గ్రామసీమ 7 తెలుగున వా. 7-15 గ్రామసీమ 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం 8 ఆం. వా. 9-15 ఉర్దూలో వా. 9-30 భజన్ 5 పంగీత్ 9-50 కమలాబాయ్ పాత్‌కార్ 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీటర్లు (840 కిలో సై.)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-35 రేడియో వ్యాయామం 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 భక్తి (శ్రీరామశాస్త్రి) వీణ 7-45 గాంధీ చర్చ-భజనావళి 8 ఆం. వా. 8-15 హిం. వా.

మ॥ 1 గీతమంజరి 1-40 హిం. వా. 1-50 తె. వా. 2 క్లారినెట్: నిలయ విద్వాంసుడు.

సా॥ 5-30 కుంకలగుంట లాల్ సాహెబ్: నాదస్వరం 6 స్థానిక ప్రకటనలు, వాతావరణము 6-05 ప్రాంతీయ వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం (మద్రాస్ నుండి రిలే) 9 ఆం. వా. 9-15 మనకాలాలు నాటిక రచన: ఆర్. దివ్యప్రభాకర్ 9.30 గీతమంజరి 10 భక్తి (శ్రీరామశాస్త్రి): వీణ.

మద్రాసు (ఎ)

819.1 మీ॥ (940 కిలో సై.)

ఉ॥ 6-50 స్వాగతం 6-55 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-00 వాద్యసమ్మేళనము 7-15 తమిళ వా. 7-30 ఎస్. పక్కిరిసామి పిళ్ళై: నాదస్వరం (తిరుచ్చి నుండి రిలే).

మ॥ 12-30 టి.ఎస్. సుబ్రహ్మణ్యం 1 మాదర్ నిగస్పీ (తమిళము) 1-30 గీతమంజరి 1-40 హిందీ వా. 1-50 గీతమాలిక 2 తమిళ వా. 2-10 రామూ, శారద: భక్తిగీతావళి 2-40 వయోలిన్: నిలయవిద్వాంసుడు. 2-50 ఎస్. ఎల్. జాకీరామ్: క్లారినెట్.

సా॥ 5 పాశ్చాత్య సంగీతము 5-30 ఆర్. ఆర్. మూర్తి (రూపకం) 6-05 ప్రాంతీయ పెయిదినగల్ (తమిళము) 6-15 భవానీ గణేశ: వీణ 6-45 రుక్మిణీ సంజని 7-15 తమిళమున వా. 7-30 ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం ఆర్. కె. వెంకటరామశాస్త్రి: వయోలిన్ మద్రాస్ ఎ. కృష్ణన్: మృదంగం 9 జంత్రసమ

అర్థవరంలో బహుళార్థ సాధక సంక్షేమ కేంద్రం

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యయనానికి ఏర్పాటు

రాజేష్ లిల్లీగూడెం, జూన్ 14: కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యయన గణపవరం జాతీయ వికాస కేంద్రానికి చెందిన అర్థవరంలో బహుళార్థ సాధిక సాంఘిక సంక్షేమ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. గణపవరం జాతీయ వికాసకేంద్రంలో ఏర్పాటైన ఇటువంటి కేంద్రాలలో ఇది నాలుగవది.

పశుపోషణ అభివృద్ధిశాఖ ఉద్యోగి శ్రీ కె. సింహాచలరాజు స్వాగతం చెప్పారు. కేంద్రానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు శ్రీమతి ఎ. చెన్న ఘంటమ్మ కృష్ణారావు ప్రారంభోత్సవం జరిపారు. ఈ కేంద్రంలో ప్రసూతిచికిత్సాస్వీకర్యం, చేతిపనులలో శిక్షణం తదితర సౌకర్యాలు ఏర్పాటు అవుతున్నవి ఆమె చెప్పారు.

కేంద్రానికి విరివిగా విరాళాలిచ్చి, బాగాపని జరిగేటు సహకరించవలసినదిగా ప్రజలకు శ్రీమతి డి.లక్ష్మీబాయమ్మ విజ్ఞప్తిచేశారు. శ్రీయుతులు సి. హెచ్. మూర్తిరాజు, ఎన్. శ్రీనివాసరావు, తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ కె. మాణిక్యాలరావు గారలు కూడా సభకు వచ్చారు. సాంఘిక విద్యాశాఖ వ్యవహర్త కుమారి పాపా బీగం వందన సమర్పణ చేశారు.

కర్నూలుజిల్లా హరిజన సేవకసంఘ మహాసభ

చాగలమర్రి, జూన్ 16: కర్నూలు జిల్లా హరిజనసేవక సంఘ మహాసభ చాగలమర్రిలో జూలై నెలలో జరుగుతుంది. మహాసభకు తగు ఏర్పాట్లుచేసే నిమిత్తం శ్రీ ఆర్. కె. రామలింగారెడ్డి అధ్యక్షులుగా ఆహ్వానసంఘం ఏర్పడినది.

నందికొట్కూరు తా॥ జమాబంది వాయిదా

గ్రామోద్యోగుల గైరహాజరు

నందికొట్కూరు, జూన్ 18:— ఈనెల 12-వ తేదీన జరగవలసిన నందికొట్కూరు తాలూకా జమాబంది జరగలేదు. చేతబాలను ఎక్కువ చేయనందుకు ఆక్షేపణగా గ్రామోద్యోగులు జమాబందికి హాజరుకాకపోవటమే దీనికి కారణం.

అంతకుపూర్వం తాలూకా గ్రామోద్యోగుల సంఘం సమావేశమై వేతనాలను ఎక్కువ చేయనందుకు నిరసనగా జమాబందికి గ్రామోద్యోగులు హాజరుకారాదని నిర్ణయించింది. మేనెల జీతాలను వెంటనే ఇప్పించవలసినదిగా జిల్లా కలెక్టరుకు ఒక తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

కావలి డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో
S. C. No. 299 of 1956
వాది—బొట్లగుంట లక్ష్మీనరసయ్య
ప్రతివాది—పోలీసుపటేలు శంకరప.
మీ నెంబరున వాది ప్రతివాదిమీద 289-6-2లకు దావా నమ్మను జారీ అయింది. తే 20-6-57 పగలు 10 గంటలకు వాయిదా వేసియున్నారు.
కాబట్టి వాయిదారోజు హాజరయి తగు వివరణలు తెల్పుకోవలసినది. లేని పక్షాన వాయిదారోజున నీ పరోక్షమున నా దావాను తీర్మానించబడును.
టి. రామమూర్తి, వాది అడ్వకేటు.
11-6-57.

వ్యభిచారానికి బాలికల అపహరణ

రాజమ్మకు జానకికి జామీను

హైదరాబాదు, జూన్ 17: వ్యభిచారంకోసం ఆడపిల్లలను అపహరించి పంజాబులో అమ్ముతున్నారని తెలిసి పోలీసులు పెట్టిన ఇక్కడ అరెస్టు చేసిన రాజమ్మ జానకీబాయిలను, నగర ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ శ్రీ ఆగారెడ్డి యిద్దరి జామీనుపై విడుదలచేశారు.

పోలీసుల ద్వారా తెలిసిన సమాచారాన్నిబట్టి, హైదరాబాదులో ఆడపిల్లలను అపహరించి పంజాబులో అమ్మడానికి ఆడవాళ్లిద్దరూ ఒకటే పనిచేస్తున్నది. పంజాబు పోలీసు అధికారులు కొందరు యిక్కడికి వచ్చి యీ విషయం మాట్లాడి వెళ్లినారు. జూన్ 12 అక్టోబర్ జూబ్లీహిల్స్‌లో రాజమ్మ ఇంటిపై దాడిచేయడం, రాజమ్మ రెండవ అంతస్తుపైనుంచి రోడ్డుమీదికి దూకి నీలిమండలు విరగ్గొట్టుకొని ఆసుపత్రిలో చేరడం పాఠకులకు తెలిసినదే.

ఈ ఇద్దరిని దర్యాప్తుకోసం అమృతసర్ తీసుకొని వెళ్లినివ్వవలసిందిగా పంజాబ్ పోలీసులు మేజిస్ట్రేటును అడిగారు.

ముద్దాయిలు కూడా జామీనుపై విడుదలకు దరఖాస్తుపెట్టుకొన్నారు.

తాను అడిగిన కొన్ని వాఖలు పత్రాలను పోలీసులు దాఖలుచేయలేకపోవడంచేత ముద్దాయిలను మేజిస్ట్రేటు జామీనుపై విడుదలచేశారు.

కాంగ్రెస్‌సంస్థ ఇక కట్టుదిట్టంగా రూపొందుతుంది

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుని వివరణ

తెనాలి, జూన్ 18: "గ్రామకాంగ్రెసు సంఘాలనుంచి, అఖిలభారత కాంగ్రెసువరకూ కాంగ్రెసు సంస్థ స్వరూప స్వభావాలలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురావాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం సంకల్పించింది. కాంగ్రెసు ఇక ముందు విచ్చలవిడిసంస్థగాకాక, క్రమశిక్షణగల పద్ధంగా, బాగా పనిచేసే కార్యకర్తలతో కట్టుదిట్టంగా వ్యవహరిస్తుంది" అని ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు చెప్పారు.

శ్రీ సత్యనారాయణరాజు ఇంకా ఇట్లా అన్నారు: "బాగా పనిచేసేవారూ, చేయని వారూ కూడా ఇప్పటి కాంగ్రెసు నిబంధనావళి ప్రకారం బాధ్యతగల పదవులను చేపట్టే అవకాశం ఉండడం శోచనీయం. అటువంటి పద్ధతి ఇకముందు ఉండదు. కొత్తవారూ, యువకులూ, బాగా ఉత్సాహంగా పనిచేయగల వారికి మాత్రమే ఇకముందు కాంగ్రెసు సంస్థలో అవకాశం ఉంటుంది. వివిధ రంగాలలో ప్రజల అభ్యున్నతికి బాగా పనిచేసే వారి నాయకత్వాన క్రమశిక్షణతో కట్టుదిట్టంగా కాంగ్రెసు ఇక పనిచేస్తుంది."

అఖిలభారత కాంగ్రెసు ఉపసంఘం సమావేశంలో పాల్గొని ఢిల్లీనుంచి శ్రీ సత్యనారాయణరాజు ఇక్కడికి వచ్చారు.

ప్రజలతో కలిసి మెలిసి తిరగండి

కాంగ్రెసు కార్యకర్తలకు సలహా

చీరాల, జూన్ 16: ప్రజలను రోజూ కలుసుకుని వారి సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయవలసినదిగా చీరాల ఫిర్కా కాంగ్రెసు కార్యకర్తలకు శాసనసభ్యుడూ, ఆంధ్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య సలహా చెప్పారు. సమావేశానికి శ్రీ కోటయ్య అధ్యక్షత వహించారు. చీరాలలో బియ్యంసప్లయి సమస్యను సమావేశం పరిశీలించింది. ఎన్నికలలో కాంగ్రెసును ప్రజలు గెలిపించారు. ఇక ఇప్పుడు ఎన్నికలయిపోయినవిగదా అని ప్రజలను కాంగ్రెసు కార్యకర్తలు మరచిపోవడం న్యాయం కాదని కాంగ్రెసు కార్యకర్తలను శ్రీ కోటయ్య హెచ్చరించారు.

చీరాల లలిత కళాసమితి

చీరాల, జూన్ 16: చీరాల పురపాలక సంఘం కట్టించిన "పిథిరంగస్థలం" అభివృద్ధికి డబ్బుసమకూర్చేందుకు ఈనెలాఖరులో నాటకాల పోటీలను జరిపించాలని లలితకళాసమితి కార్యవర్గం నిన్న సాయంకాలం తీర్మానించింది. సమావేశానికి శ్రీ వి. రామయ్యశ్రేష్ఠి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఆర్. హరిప్రసాదరావు, ఎస్. వీరరామయ్యనాయుడు మొదలయినవారు కూడా సమావేశానికి వచ్చారు.

సజ్జాపురంలో అగ్నిప్రమాదం

హైదరాబాదు, జూన్ 17: పశ్చిమ గోదావరిజిల్లా సజ్జాపురంలో క్రితం శనివారంనాడు అగ్నిప్రమాదం సంభవించి, రు 20 వేల ఆస్తి-కొంత ఆహారధాన్యంకూడా - తగులబడి పోయినట్లు, అధికారులద్వారా ఇక్కడికి వర్తమానం చేరింది.

రు 1500 ల కరెన్సీనోట్లు కూడా దగ్ధమై పోయినవట.

ప్రాణనష్టం ఏమీలేదు.

పట్టువస్త్రాల దొంగతనం

హైదరాబాదు, జూన్ 17: పట్టువస్త్రాలు దొంగిలించిన నేరానికిగాను రామచందర్ అనునతనికి, నగరంలోని రెండవ డివిజన్ అదనపు మేజిస్ట్రేటు ఐ. పి. సి. 379 సెక్షన్ క్రింద 8 నెలల కఠినశిక్ష విధించారు.

ఈ రామచందర్, నారాయణ అను ఇంకొకని సహాయంతో (ఈ నారాయణ పరారీలో ఉన్నాడు) ఫలక్‌నుమాలోని సౌత్ ఇండియన్ ట్రాన్స్‌పోర్టు కంపెనీ గిడ్డంగులనుంచి రు 8561/- ఖరీదుగల సిల్కువస్త్రాన్ని దొంగిలించాడని నేరారోపణ.

కాటన్ మార్కెట్ జూదం

బందరు, జూన్ 16: రాబర్ట్‌పేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. నాగయ్య పోలీసు సిబ్బందితో ఈనెల 12వ తేదీని మంగళవారి పందులో (21 వ వార్డ్) ఒక ఇంటిమీద దాడి జరిపి కాటన్ మార్కెటు రేట్ల జూదానికి ఉపయోగించే కాగితాలు (బెట్టింగ్ స్లిప్స్), రు 835-13-0 రొక్కము, కొన్ని పుస్తకాలు వశపరచుకొన్నారు. అక్కడ పురపాలక సంఘ సభ్యులలో ఒకరిది.

పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ అజీం సాహెబ్, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఐ. గౌతమరావు, పోలీసు సిబ్బందితో గొడుగుపేటలో ఒకఇంటిమీద దాడిచేసి కాటన్ మార్కెట్ బెట్టింగుకాగితాలు, ఎనిమిది రూపాయల చిల్లర రొక్కము వశపరచుకొన్నారు. ఈ సందర్భంలో పోలీసులు ఒకరిమీద ఫిర్యాదుచేయగా మాజీ సర్పంచ్ 25 రూపాయలు జరిమానా విధించారు. (స్వ. వి.)

అమరావతిలో పుష్కరాల ఏర్పాట్లు

మంత్రి శ్రీ రంగారెడ్డి పరిశీలన

కాకినాడ, జూన్ 17: అమరావతిలో కృష్ణా పుష్కరాల ఏర్పాట్లను అంతరంగిక వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి పరిశీలించారు. డెప్యూటీ కలెక్టరు శ్రీ ఎస్. వెంకటస్వామి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ టి. వి. రాజేశ్వర్, సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పట్నాయక్ మొదలయినవారు వెంట రాగా మంత్రి నిన్న అమరావతికి వచ్చారు. శాసన సభ్యుడు శ్రీ బి. రామస్వామిరెడ్డి పంచాయతీ అధ్యక్షుడు శ్రీ దార్ల నరసింహంగారలు స్వాగతం చెప్పారు.

మంత్రి అమరలింగేశ్వరస్వామి దేవాలయానికి వెళ్ళి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు శ్రీయుతులు గోళ్లమూడి శంకరప్రసాదరావు, దాసయ్యగారలు మంత్రికి స్వాగతం చెప్పారు. పురాతన శిల్పాలను మంత్రి చూచారు. ప్రదర్శనశాలాధికారి శ్రీ ప్రసాదరావు శిల్పాల చరిత్రను మంత్రికి వివరించారు.

అభివృద్ధిఅం[illegible] దేశాలమధ్యతే[illegible]

అణుశక్తిప్రభావంగూ[illegible] యాటెన్[illegible]

మదరాసు, జూన్ 18: అభివృద్ధి యైన దేశాలు, అభివృద్ధి కాని దేశాల మధ్యగల అఘాతాన్ని తీసివేయటానికి వీలులేదనీ అందులో ముఖ్యంగా అణుశక్తి రావటంతో మరింతదూరం కావచ్చునని కొంతమంది ప్రముఖులు భావిస్తున్నట్లు ఇక్కడ సమావేశంలో పున్నతూర్పు ఆసియా ఆర్థిక సహాయసంస్థ సమావేశానికి అందజేసిన పత్రికా రాజ్యనివేదిక ద్వారా తెలుస్తోంది.

ఈ నివేదికను ఆహారవ్యవసాయ సంస్థకోసం వారి గ్రామీణపరిశ్రమల ప్రవీణుడు శ్రీ యాటెన్ తయారు చేశారు. అయితే ఆయన ప్రవీణులు ఎవరో స్పష్టంగా చెప్పలేదు.

మరో పారిశ్రామిక విప్లవానికి దారి తీస్తున్న నూతన శకంలో అంతర్జాతీయ సన్నిహిత సహకారానికి ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయని కూడా అందులోవుంది. అంతర్జాతీయ ప్రత్యేక సంస్థలు కొనసాగిస్తున్న కార్యక్రమాలతో సహకరించకుండా వుండలేమని [illegible]

[illegible] నిన్న మధ్[illegible] పులబంగళా[illegible] సంఘ కార్యని[illegible] దిగువ సూచించి[illegible] కొన్నారు: శ్రీ ఇ. సి. [illegible]తుడు, శ్రీ బి. ఆంజనేయులు కార్యదర్శి. డాక్టరు ఎస్. శేషాచార్లు, సంయుక్త కార్యదర్శి. శ్రీయుతులు కె. కృష్ణాజెట్టి, ఆర్. వెన్నారెడ్డి, కె. ఎమ్. రామయ్య, కె. లక్ష్మయ్య, జి. గురుమూర్తిశెట్టి, సి. శ్యాంగారవేలు మొదలియార్, బి. కృష్ణమూర్తిరావు కె. సంజప్ప.

తెలంగాణా టోకు వస్త్ర వ్యాపారస్థుల హర్తాళ్

సహేతుకమైన కోర్కెల పరిశీలనకు ప్రభుత్వం సిద్ధమేనని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, జూన్ 18: తెలంగాణాలో టోకు వస్త్ర వ్యాపారస్థులు గడువు నిర్ణయం లేకుండా ప్రారంభించిన హర్తాళ్ ఇంకా జరగాలని ఇక్కడ జరిగిన వర్తకుల ప్రతినిధుల సమావేశం నిర్ణయించింది. తెలంగాణా ప్రాంతంలోకంటే ఆంధ్రప్రాంతంలో వస్త్రాలపై అమ్మకం పన్ను ఎక్కువ. ఆంధ్రప్రాంతంలో అమలులో ఉన్న వస్త్రాలపై అమ్మకం పన్నును తెలంగాణాప్రాంతానికి ఈనెల 15 నుంచీ వర్తింపవేశారు. అందుకు నిరసనగా ఆరోజు సికిందరాబాదు, హైదరాబాదు జంట నగరాలలోని టోకు వస్త్ర వ్యాపారస్థులు హర్తాళ్ ప్రారంభించారు.

వరంగల్లు, కరీంనగరం, నిజామాబాదులోని టోకువస్త్ర వ్యాపారస్థులు కూడా ఈ హర్తాళ్‌లో చేరారు.

ఇతర వర్తకుల సహకారంకూడా కలుపుకువచ్చి రాష్ట్రమంతటా హర్తాళ్ చేసే సంగతినికూడా నేటిసమావేశంలో సికిందరాబాదు టోకు వస్త్ర వ్యాపారస్థుల సంఘం పరిశీలించింది.

ముఖ్యమంత్రి వ్యాఖ్య

రాష్ట్రమంతటా ఒకే ఒక పద్ధతిన అమ్మకంపన్ను వసూలుచేసే ఉద్దేశంతో కొత్తపన్నులను అమలులోకి తీసుకురావడం జరిగిందని టోకు వస్త్ర వ్యాపారస్థుల హర్తాళ్‌పై వ్యాఖ్యానిస్తూ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి అన్నారు. "వర్తకుల సహేతుకమైన కోరికలను పరిశీలించడానికి ప్రభుత్వం సిద్ధమే. అయితే మరి ఒకే ఒక వస్తువుపై రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో ఒకరకంగానూ, మరొక ప్రాంతంలో మరొకపద్ధతిలోనూ అమ్మకంపన్ను వసూలు చేయడం న్యాయంకాదు." అని కూడా ఆయన చెప్పారు.

వివాదాల పరిష్కార న్యాయస్థానం ఏర్పాటు

1957 ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టం ప్రకారం ఈనెల 15 నుంచీ అమ్మకం పన్నుల అప్పీళ్ళ పరిష్కార న్యాయస్థానాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేసింది. దానికి శ్రీ వి. సత్యనారాయణ అధ్యక్షులు; శ్రీయుతులు పి. ఎస్. నారాయణరావు డి. రామదాసుగారలు అందులో సభ్యులు.

ఈ చట్టం అమలులోకి వచ్చేముందు ఆంధ్రప్రాంతంలోని వాణిజ్య పన్నులశాఖ డెప్యూటీ కమీషనర్లూ, వాణిజ్యపన్నులశాఖ అధికారులు ఏయేప్రాంతాలకు సంబంధించిన వ్యవహారాలను పరిశీలిస్తున్నారో-ఆయాప్రాంతాల వ్యవహారాలనే ఈనెల 15 నుంచీ ఈ చట్టం అమలులోకి వచ్చినప్పటినుంచీ కూడా పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది.

అదేవిధంగా 1950 హైదరాబాదు అమ్మకంపన్నుల చట్టంప్రకారం తెలంగాణా ప్రాంతంలో వాణిజ్యపన్నుల అధికారులు ఈ కొత్తచట్టం అమలులోకి రాకముందు ఏయేప్రాంతాల వ్యవహారాలను చూస్తున్నారో - ఆయాప్రాంతాల వ్యవహారాలనే ఇకముందు కూడా చూస్తారు.

అమ్మకంపన్నుల చట్టం, ఇతర వాణిజ్యపన్నుల చట్టాలను అమలు చేయించే వ్యవహార నిర్వహణకుగాను జూన్ 15 నుంచీ తెలంగాణాలో ఈ క్రింది డెప్యూటీ కమీషనర్ల మండలాలను ఏర్పాటుచేశారు.

(1) హైదరాబాదు మండలం. ఇందులో హైదరాబాదు రెవెన్యూజిల్లా అంతా ఉంటుంది. (2) నిజామాబాదు మండలం - ఇందులో మెదక్, కరీంనగరం, నిజామాబాదు, అదిలాబాదు రెవెన్యూ జిల్లాలుంటవి. (3) వరంగల్లు మండలం. ఇందులో వరంగల్లు, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగరం, రెవెన్యూ జిల్లాలుంటవి. ఈ మూడు మండలాల ప్రధాన కార్యాలయాలూ హైదరాబాదు నగరంలోనే ఉంటవి.

వ్యాపారస్థుల సంఘాధ్యక్షుని ప్రశ్న

సికిందరాబాదు, జూన్ 18: వస్త్రాల వంటి వాటిపై కేంద్ర ప్రభుత్వం అదనంగా ఎక్సయిజు సుంకం విధించే పద్ధతికి రాష్ట్రప్రభుత్వం ఒప్పుకొని, ఇప్పుడింత తొందరగా అమ్మకం పన్ను చట్టాన్ని ఎందుకు అమలులోకి తీసుకువచ్చారో అర్థం కావడంలేదని సికిందరాబాదు నగరంలోని టోకు వస్త్ర వ్యాపారస్థుల సంఘం అధ్యక్షుడు శ్రీ బి.కుమారస్వామి నిన్న అన్నారు.

తెలంగాణా ప్రాంతంలో వస్త్రాలపై అమ్మకం పన్నును ఎక్కువ చేసినందుకు నిరసనగా శనివారంనుంచీ హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలో దాదాపు 220 మంది టోకు వస్త్ర వ్యాపారస్థులు గడువు లేకుండా హర్తాళ్ చేస్తున్నారు. తెలంగాణా ప్రాంతంలో కూడా వస్త్రాలపై అమ్మకం పన్నును ఆంధ్ర ప్రాంతంలో అమ్మకంపన్ను స్థాయికి పెంచే సవరణ చట్టం శనివారంనుంచీ అమలులోకి వచ్చింది. ఆ రోజు నుంచే హర్తాళ్ ప్రారంభమైంది.

శ్రీ కుమారస్వామి ఇంకా ఇట్లా చెప్పారు: "ఇట్లా అమ్మకంపన్నును ఎక్కువచేసినందువల్ల వస్త్రాల వ్యాపారస్థులకూ, కొనుగోలుదార్లకూ కూడా ఇబ్బందికలిగింది. అమ్మకంపన్ను వ్యవహారమంతటినీ సమగ్రంగా సంస్కరించే సంగతి కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్న ఈ సందర్భంలో వస్త్రాలపై అమ్మకం పన్నును ఎక్కువచేయడం సమంజసం కాదని వివరిస్తూ రాష్ట్రప్రభుత్వానికి ఒక విజ్ఞప్తిని వస్త్రవ్యాపారస్థులసంఘం ఇంతకుముందే సమర్పించింది. ఇంతవరకూ తెలంగాణాలో వస్త్రాలపై వసూలు చేస్తున్న అమ్మకంపన్నును ఈవిధంగా రెండున్నరరెట్లు ఎక్కువ చేయడం తెలంగాణాప్రాంతానికి ఇచ్చిన హామీలకు విరుద్ధం. ఆయా వ్యయాల పంపిణీ వ్యవహారం ప్రాంతీయ సంఘానికి సంబంధించినది. రాష్ట్రమంతటా ఒకే విధంగా అమ్మకంపన్నును వసూలు చేయదలిస్తే ఆంధ్ర ప్రాంతంలో వస్త్రాలపై ఇప్పుడు వసూలు చేస్తున్న అమ్మకంపన్నును తెలంగాణా ఇంతవరకూ వసూలు చేస్తున్న అమ్మకంపన్ను స్థాయికి తగ్గించవచ్చు."

"కొనుగోలు దారులకు ఒక నెల వరకూ సరిపోయే వస్త్రాలు చిల్లర వర్తకులవద్ద ఉన్నవి. అందువల్ల ఈ హర్తాళ్ వల్ల కొనుగోలు దార్లకు ఇబ్బందేమీ కలగదు. కృత్రిమంగా ధరలు పెరగడమనేదేమీ జరగదు."

"ఈ హర్తాళ్ కారణంగా టోకు విక్రయదుకాణాలలో దాదాపు రు 1 కోటి వస్త్రాలు అట్లా పడిఉన్నవి. గడువనేదేమీ లేకుండా హర్తాళ్ జరుగుతుంది. జంట నగరాలలోని ఇతర వర్తకుల సహకారాన్నికూడా సంపాదించేందుకు ప్రయత్నిస్తాం."

త్రిశూలధారి

పండిత దీ. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్. మద్రాసు-17.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(స్థాపితము : డిశంబరు 1911)

హెడ్ ఆఫీసు : మహాత్మాగాంధి రోడ్డు, ఫోర్ట్, బొంబాయి-1.		
అనుమతిపొందిన మూలధనము	... ...	రు. 6,80,00,000
దాపేసిన మూలధనము	... ...	రు. 5,76,66,125
అంచిన మూలధనము	... ...	రు. 8,14,54,250
వస్తు నిధి తదితర నిలువలు	... ...	రు. 4,02,77,122
31-12-56 లేదీనాటికి డిపాజిట్లు	... ...	రు. 1,39,01,90,571

డైరక్టర్లు: సర్. హోమి మోడి, కే. బి. ఇ. (చైర్మన్).
శ్రీ కూవర్జి హర్మాన్‌జీ భాభా, (వైస్ చైర్మన్)
శ్రీ దిన్‌షా డి. రోమర్; శ్రీ ధరమ్‌సే మూల్‌రాజ్ ఖటావ్.
శ్రీ మన్ మోహన్ దాస్ మాధవ్ దాస్ అమెర్సే.
శ్రీ సి. పి. వాడియా; శ్రీ చిమన్‌లాల్ బాపాలాల్ పరీఖ్.
శ్రీ ఫ్రాంక్‌జీ జె. గజ్‌దార్,
సర్ జంషట్‌జీ జీజీభాయ్, బారెట్లా; సర్ జీవాజీరావు మాధవరావు సింధియా జి.సి. ఎస్.ఐ; జి.సి. ఐ.ఇ; గ్వాలియర్ మహారాజా.
ఇండియా, పాకిస్తాన్, బర్మాలలోని అన్ని ముఖ్యనగరాలు, పట్టణాల్లో, లండన్‌లోను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులు ఉన్నవి.
లండన్ బ్రాంచి : 159, ఫెన్‌చర్చి వీధి, లండన్. ఇ. సి. 8.
న్యూయార్కు ఏజెంట్లు : ది గ్యారంటీ ట్రస్ట్ కంపెనీ ఆఫ్ న్యూయార్కు, ది ఛేస్ నేషనల్ బ్యాంక్.
ఎన్. కె. కరన్‌జియా, జనరల్ మేనేజర్.



శ్రేష్ఠరకం నూళ్లు

శ్రేష్ఠ రకపు వస్త్రాలను ఎప్పుడూ శ్రేష్ఠ రకపు నూళ్లతోనే తయారు చేస్తారు. "కావేరి" అనుపేరు ఉంటే, అది అత్యంత శ్రేష్ఠ రకం నూలని అర్థం చేసుకొనవంది. అందుచేత, సాధ్యమైందరూ "కావేరి" నూళ్లకావాలని కోరటంలో ఆశ్చర్యం ఏమీ లేదు.

కదుళ్ల రింగు	24,800
కదుళ్ల డబ్లింగు	5,112
ఉద్దేశింపబడ్డ విస్తరింపు	6,400 కదుళ్లు

పడకబడ్డ కొంటు నెంబర్లు: ప్రతి, 32లు, 60లు & 2/60లు మరియు స్టేపిలు తంతువు 2/40లు

కావేరి స్పిన్నింగ్ & వీవింగ్ మిల్స్ లిమిటెడ్.

మేనేజింగ్ ఏజెంట్లు,
మెసర్స్ యునైటెడ్ యిండస్ట్రీస్ (పుదుక్కోట్ట) ప్రైవేట్ లిమిటెడ్.
మిల్స్: వెల్లనూర్, కావేరి నగర్ P. O.
రిజిస్టర్డ్ ఆఫీసు,
మూడవ యింతస్తు, ఇండియన్ చేంబర్ బిల్డింగ్స్, మద్రాసు-1.
ఫోన్: 55008 - మద్రాసు టెలిగ్రామ్స్: "CAUVERIS"
ఫోన్: 1 పుదుక్కోట్ట మద్రాసు & పుదుక్కోట్ట

CAUVERY SPINNING & WEAVING MILLS LTD.



అపూర్వపు వర్తకులు దూరదేశాలకు తమ నిల్కుల, బ్రోకేడ్‌ల అమిత ఎగుమతులవల్ల ధనంతో తులతూగారు. జీవితమందు ప్రతివస్తువూ శ్రేష్ఠమైనది పొందగలిగేవారు. ఈనాటి వర్తకులు బిస్కట్లందు అత్యుత్తమమైనవి వారు కోరినప్పుడు పార్లేవారి మొనాకో సాల్టెడ్ స్నాక్స్‌ను ఎన్నుకొంటున్నారు.

పార్లేవారి మొనాకో
భారతదేశపు మొట్టమొదటి శ్రేష్ఠమైన ఖారా బిస్కట్లు

పుష్పమువలె... రెక్సోనాతో మీ చర్మ సౌందర్యము వికసించును

రెక్సోనా సబ్బులో, కేడిల్... చర్మమును పోషించు నటువంటియు మీ సహజ సౌందర్యమును బయల్పరచుటకు సహకరించునటువంటియు ఒక ప్రత్యేక నూనెల మిశ్రమము గలదు!

ఇది ఒక్కటే కేడిల్‌తోగూడిన సబ్బు

రెక్సోనా ప్రొవ్రయిటరీ లిమిటెడ్ తరపున భారతదేశంలో తయారుచేయబడినది

RP. 148 x 52 TL

...ప్పను. "డెన్మార్క్ ... వ్యవస్థలో సహకారో... భూమికను, స్థానాన్ని ...ంగా గమనించాలని నా... ...క్త" అని శ్రీ నెహ్రూ ... పెన్‌హాగెన్ చేరగానే విలే... ...రుల ప్రశ్నలకు సమాధానం ...చ్చారు. ద్వితీయ ప్రణాళిక అమలుకు డెన్మార్క్ చేయగల ...ర్థిక సహాయం స్వల్పమే అయినా, భారతదేశం సాంకేతిక సహాయాన్ని అధికంగా పొంద వచ్చును. శ్రీ నెహ్రూ డెన్మార్క్ విధానాలను గ్రహించి, భారతదేశ సమస్యలను, అవసరాలను డెన్మార్క్ ప్రజలకు ప్రభుత్వానికీ వివరించారు. భారత ప్రభుత్వం అనుసరిస్తున్న తటస్థ విధాన అంతర్యాన్ని విశదం చేశారు. ప్రధానమంత్రి పర్యటన ఫలితంగా డెన్మార్క్ భారత దేశాలు ఇప్పటికంటె ఎక్కువ సన్నిహితమైనవి. ఆర్థిక వ్యాపార, సాంస్కృతిక విషయాల్లో పరస్పర సహకారానికి ప్రాతిపదిక ఏర్పడినది. శ్రీ నెహ్రూ పర్యటన రెండు దేశాలకు ప్రయోజనకరమైనది.

...సంజన కగు దా...
...ర్మ నవమునులెల్లన్
(మహాభారతము)

హేమలంబ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
గురువారం

శ్రీ నెహ్రూ పర్యటన

ప్రధానమంత్రి నెహ్రూ డెన్మార్క్ పర్యటన పూర్తి అయినది. శ్రీ నెహ్రూ ఇది వరకు అమెరికా, రష్యా, బ్రిటన్, ఇంకా అనేక ప్రాచ్య, పాశ్చాత్య దేశాలను సందర్శించారు. ఈ పర్యటనలకూ డెన్మార్క్, నార్వే, ఫిన్లెండ్ దేశాల్లో ప్రస్తుతం సాగిస్తున్న పర్యటనకూ చాలా తేడా వున్నది. బ్రిటన్, అమెరికా, రష్యా మొదలైన దేశాలకు శ్రీ నెహ్రూ ప్రముఖ రాజకీయ వేత్తగా, ఒక యాత్రీకుడుగా వెళ్లారు. డెన్మార్క్ పర్యటనను ఒక విద్యార్థిగా సాగించారు. డెన్మార్క్, భారత దేశాలు ప్రాచీనమైనవే. రెండు దేశాల ప్రాచీనచరిత్ర వీరరస భరితమైనదే. ఇక ఈ యుగంలో రెండు దేశాల లక్ష్యము ఒక్కటే. డెన్మార్క్ శాంతియుత పద్ధతుల ద్వారా, సమతాధర్మం ప్రాతిపదికగా శ్రేయోరాజ్యాన్ని సాధించినది. ఆ దేశం అనుసరించిన సహకారపద్ధతులు ప్రపంచానికి అంతకూ అనుసరణీయమైనవి. పాడిపంటల సమృద్ధిని డెన్మార్క్ సాధించినవిధము ప్రశంసనీయమైనది. కనుకనే ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ డెన్మార్క్‌లో వున్న మూడు రోజులూ రాజకీయసమాలోచనలలో గడపక వివిధక్షేత్రాలను సందర్శించడంతో గడిపివేశారు. డెన్మార్క్ ప్రధాన మంత్రితోనూ, ఇతర మంత్రులతోనూ శ్రీ నెహ్రూ జరిపిన సమాలోచనలలో కూడా రాజకీయ విషయాలకంటె ఆర్థిక, సాంఘిక విషయాలే ఎక్కువ ప్రాధాన్యం వహించినట్లు కన్పిస్తున్నది.

ప్రజాస్వామిక దేశాల్లో శ్రేయోరాజ్య స్థాపనకు సహకారపద్ధతులే శరణ్యము. కనుకనే భారతప్రభుత్వం ఇటీవల వ్యవసాయ రంగంలోనూ, పారిశ్రామికరంగంలోనూ, ఒక విధమైన సహకారపద్ధతిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తున్నది. వ్యవసాయ రంగంలో సహకార పద్ధతులను తెలుసుకు రావడానికి ఒక ప్రతినిధి వర్గాన్ని చైనా పంపడం జరిగింది. పరిశ్రమల నిర్వహణ వ్యవస్థల్లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం గురించి ప్రవీణుల సంఘం యూరప్ దేశాలు సందర్శించి ఒకనివేదికను తయారుచేసింది.

ప్రధానమంత్రి డెన్మార్క్ పర్యటన ఫలితంగా భారత ప్రభుత్వం అనుసరింపగల 'సహకారపద్ధతి' కి స్పష్టమైన రూపం

గీతజ్వరం నిరోధక చర్యలు

(1 వ పుట తరువాయి)

రోగుల ఇంటికి వెళ్ళి చికిత్స చేస్తారు. ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న ఔషధాలయాలన్నింటిలోనూ మందులు తీసుకోవచ్చు.

హైదరాబాదు అంటువ్యాధుల ఆసుపత్రిపక్క ఇప్పుడు మూడు 'సంచార వైద్య శకటాలు ఉన్నాయి. టెలిఫోన్ ద్వారా సమాచారం అందితే రోగులను ఆసుపత్రికి చేరవేసే ఏర్పాటు చేస్తారు. నవత్ నగర్, గరీబ్ నగర్, మల్లేపల్లి, ప్రాంతాలలో నివసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సౌకర్యాలు చేయబడుతున్నవి.

కృష్ణా పుష్కరాలు

కృష్ణాపుష్కరాల సందర్భములో ఇరవై ముప్పై లక్షల యాత్రికులు వస్తారని మొదట్లో అంచనా వేసి రాకపోకలకోసం ప్రత్యేకం యేర్పాటు చేసిన రైళ్లనూ, యీ శీతజ్వరం మూలంగా రద్దుచేయడమైందని శ్రీ గుప్త చెప్పారు.

అదనముగా వేసిన బస్సులనుకూడా ఉపసంహరించబడినాయని విజయవాడ ప్రాంతంలోని ఉత్సవాలకు టిక్కెట్లు యివ్వరాదని కూడా ప్రభుత్వం నిశ్చయించుకొన్నదని ఆయన అన్నారు. ప్రస్తుత పరిస్థితిలో ఎంతమంది యాత్రికులు వస్తారని అనుకొంటున్నారు. అనగా, ఇన్ని నిర్బంధాలు ఉన్నా రోజు 10 వేలమంది రావచ్చునని వచ్చినవారికి స్నానానికి వసతికి ప్రభుత్వం యేర్పాట్లు చేస్తుందని శ్రీ గుప్త చెప్పారు.

గుంటూరులో వ్యాధి ఉధృతం

విజయవాడలో కొంచెం తగ్గుముఖం పట్టినట్లు వార్తలు వచ్చాయి కాని గుంటూరులో మాత్రం జ్వరం ఇంకా ఉధృతంగానే ఉందనీ ఆయన అన్నారు.

మే 23 నుంచి జూన్ 15 వరకు శీతజ్వరం సోకినవారి సంఖ్య 3241 అని జిల్లాలవారీగా యీ వివరాలు యిచ్చారు. కడప 946, విశాఖపట్టణం 880, కృష్ణా 869, అనంతపురం 343 తూర్పుగోదావరి 339, కర్నూలు, 260 గుంటూరు 189, ఖమ్మం 155, పశ్చిమ గోదావరి 99, నెల్లూరు 58, నెల్లూరు 32, నిజామాబాద్ 20, మెదక్ 18, కరీంనగర్ 16, మహబూబ్‌నగర్ 16, వరంగల్.

జంట నగరాలలో ఉపయోగించేందుకు జిల్లాలనుండి మందులు తీసుకొనిరావడం లేదని, జిల్లాలలో తగినంతగా మందులు నిల్వఉంచాలని ప్రభుత్వం భావిస్తోందని శ్రీ గుప్త చెప్పారు.

ప్రజారోగ్యచట్టం 75 వ సెక్షన్ జంటనగరాలలో అమలు జరపాల్సిన అవసరం యేర్పడలేదని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పత్రికావిలేఖరులతో యీగోష్ఠిలో వైద్యశాఖ డైరక్టరు మేజర్. కె. ఎస్. రావు ప్రసంగించవలసి ఉంది. కాని ఆయనగారికి, డిప్యూటీ డైరక్టరు డా॥ అహులేవీయాకు శీతజ్వరం పోకడంవల్ల వారు రాలేదు.

శీతజ్వరంవల్ల మరో నల్గురి మృతి

1వ పుట తరువాయి

బట్వాడా సంఖ్య తగ్గిపోయింది.

చెరుకుపల్లి ఫిర్కా

చెరుకుపల్లి ఫిర్కాలోను పరిసర ప్రాంతంలోను చాలామంది శీతజ్వరంతో బాధపడుతున్నారు. ఇక్కడ రోజు రోజుకు ఉధృతం ఔతోంది.

అద్దంకి, ఆరుగొలనులలో

ఆరుగొలనులో ఈవ్యాధి సుమారు 25 మందికి సోకింది.

అద్దంకిలో 50 మందివరకూ ఈజ్వరంవల్ల బాధపడుతున్నారు. ఇక్కడ స్పోటకం కూడా వుంది.

కలకత్తాలో మరో 10 మంది మరణం

కలకత్తాలో శీతజ్వరంవల్ల మరోపది మంది మరణించారు. వీరితోకలిపి ఇంతవరకూ ఇక్కడ చనిపోయినట్లు తెలిసిన సంఖ్య 109. గత నెలరోజులుగా ఉన్న జ్వరం ఉధృతం ఇప్పుడు తగ్గింది. వగరంలోని విద్యాలయాలను జూలై 1 వరకు తెరవడం లేదు.

ఢిల్లీలో మరొకరి మృతి

ఢిల్లీలోని ఇర్విన్ ఆసుపత్రిలో ఈ జ్వరం వల్ల సోమవారం రాత్రి ఒకరు చనిపోయారు. దీనితో కలిసి ఇంతవరకు ఐదుగురు మరణించారు. ఆదివారంవాడు 3057 మందికీ, సోమవారంవాడు 2447 మందికీ జ్వరం సోకింది.

కేరళ శాసనసభ వాయిదా

తిరువేంద్రంలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను శీతజ్వరం ఉధృతంగా ఉన్నందువల్ల కేరళ శాసనసభను కొద్దిరోజులపాటు వాయిదా వేయడానికి వీలుగా బడ్జెట్‌పై చర్చజరిగి, ఓటు తీసికొనే వ్యవధిని తగ్గించారు. 24 వ తేదీనాడు జరగవలసిన ఓటింగు 20 నే జరుగుతుంది.

వివిధ ప్రాంతాలలో పరిస్థితి

అహమ్మదాబాదులో ఇంకా ఏమీ తగ్గుముఖం పట్టలేదు. తిరువేంద్రం జిల్లాను శీతజ్వర ప్రాంతంగా కలెక్టరు ప్రకటించారు. తంజావూరు జిల్లాలోని పుల్ల అనే గ్రామంలో ఇద్దరు చనిపోయారు. ఈ జిల్లాలో వీరితో కలిపి మొత్తం 5 గురు మరణించారు. తంజావూరు, టెంకాసి వివిధ ప్రాంతాలలోను ఉధృతంగా ఉంది.

మశూచివల్ల ఆంధ్రలో 22 మంది మరణం

శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి, గుంటూరు, కర్నూలు జిల్లాలలో జూన్ ఎనిమిదవ తేదీతో అంతమైన వారానికి 22 మంది చనిపోయారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఐదుగురు చనిపోయారు. ఈ జిల్లాలో కలరా కూడా వ్యాపించింది. ఎనిమిది మందికి ఈ వ్యాధిసోకగా వలుగులు చనిపోయారు.

అన్నిరాజ్యాలుపంచశీలను ఆమోదిస్తేనే శాంతి

నేటి ప్రపంచపునడక అత్యంత ప్రమాదకరంగాఉన్నదని నెహ్రూ

హెల్సింకీ, జూన్ 19: ప్రపంచ రాజ్యాలన్నీ పంచశీలను ఆమోదిస్తే, ప్రస్తుత అంతర్జాతీయ విరోధాలకు స్థానం ఉండదనీ, అప్పుడే ప్రపంచశాంతి ఏర్పడుతుందనీ, నేటి ప్రపంచపు నడక అత్యంత ప్రమాదకరంగా ఉన్నదనీ ఫిన్లాండు ప్రధానమంత్రి శ్రీ సుక్సేలైనెన్ చేసిన విందులో మాట్లాడుతూ నిన్న భారతప్రధాని నెహ్రూ హెచ్చరించారు.

ఈ విందులో మాట్లాడుతూ పంచశీలపై తమ విశ్వాసాన్ని శ్రీ నెహ్రూ పునరుద్ఘాటించారు. యుద్ధనిరోధానికీ, ప్రపంచ శాంతి స్థాపనకు పంచశీల ఒక్కటే మార్గాంతరం అన్నారు.

"పంచశీల అని మనం వ్యవహరించే శాంతియుత సహజీవనానికి సంబంధించిన ఐదు సూత్రాలను ప్రపంచ రాజ్యాలన్నీ ఏవిధంగా నైనా ఆమోదిస్తే ప్రస్తుత అంతర్జాతీయ వైరుధ్యానికి స్థానం ఉండదు. ఈ పదాన్ని పదే పదే వల్లిస్తూండడంవల్ల ప్రపంచం అంతా పవిత్రం ఔతుందని నేను అనుకోవడం లేదు. ప్రతివారు జాగరూకతతో వ్యవహరించవలసి ఉండవచ్చు. కాని ప్రపంచంలో కొంత ప్రజాభిప్రాయాన్ని రూపొందిస్తే దుష్టశక్తులు సైతం తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించే వీలుఉండదు. ఎందుచేతనంటే ప్రజాభిప్రాయానికి ఈశక్తులపై కూడా క్రమంగా ప్రాబల్యం వస్తుంది. భవిష్యత్తును గురించి ఎవ్వరూ నిశ్చయంగా ఉండలేరు. ఈ ప్రపంచంలో ప్రతివారూ కొన్ని క్లిష్టపరిస్థితులను ఎదుర్కోవాలి. కాని అన్నింటిలోనూ అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఏమంటే ప్రస్తుత ప్రపంచపోకడ" అన్నారు నెహ్రూ.

ప్రజాస్వామ్యాన్ని విస్మరిస్తున్నది ప్రజాస్వామ్య రాజ్యాలే

ప్రచ్ఛన్న యుద్ధాన్ని ఖండిస్తూ తటస్థవిధాన ప్రాశస్త్యాన్ని శ్రీ నెహ్రూ వివరించారు. "స్వతంత్ర విదేశాంగవిధానాన్ని అవలంబించడానికి ప్రత్యామ్నాయం ఏమంటే, మనం ఇతరులకు లొంగిపోవడమే. ఇది సరియైన విధానంకాదు. ఏపరిస్థితిలోనూ ఇది ప్రజాస్వామ్య విధానం కాదు. మరదృష్టవశాత్తు ప్రజాస్వామ్య రాజ్యాలే అంతర్జాతీయ రంగంలో అభ్యుదయ ప్రజాస్వామ్య విధానాలను విస్మరిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల భావాలకుస్థానంఉండాలి. వీరికి కొంత ప్రోత్సాహం కూడా ఇస్తుంది. ప్రతిదేశమూ ఇతరదేశాలతో పరస్పర సహకారంతో వ్యవహరించాలి. శక్తివంతమైన పెద్దరాజ్యమే అందరికన్నా ఎక్కువ భయపడుతోంది. ఇది చాలా ఆశ్చర్యకరమైన విషయం. ఇప్పుడు అధిక శక్తివంతమైన దేశాలు అమెరికా, రష్యాలు. వీరు ఒకరినొకరుచూసి భయపడుతున్నారు. ఇలాంటిభయం మనకు ఎలాంటిదోనా చూపదు. మనిషి ప్రపంచం అణుయుగావస్థలో ఉంది." అన్నారు.

స్వాతంత్ర్యం పొందినతరువాత భారతదేశం ఎదుర్కొన్న సమస్యలను వివరిస్తూ, తప్పులను సరిదిద్దుకొనే పద్ధతిని అవలంబించామన్నారు. అంతేకాని కరుడుగట్టిన కొన్ని సిద్ధాంతాలను పట్టుకొని వ్రేలాడలేదు. ఇలాంటి సిద్ధాంతాలను అంటిపెట్టుకొనడంవల్ల, అనేక చిక్కులువస్తాయి. పైగా ఇవి ఈకాలానికి అనుగుణంగా అనుసరించవలసిన విధానాలు కావు అన్నారాయన.

తమపట్ల చూపిన ఆదరాభిమానాలకు ఫిన్లాండు ప్రధానిని శ్రీ నెహ్రూ అభినందించారు.

సమితిలో పూర్తి ప్రాతినిధ్యం ఉండాలని ఫిన్లాండ్ ప్రధాని

ఫిన్లాండ్ ప్రధాని శ్రీ సుక్సేలైనెన్ భారతి ప్రధానికి స్వాగతం ఇస్తూ, ఉభయదేశాల విధానమూ ప్రాథమికంగా ఒకటే అన్నారు. సమితి శక్తివంతంగా పనిచేయడానికి, ఈసంస్థలో ప్రపంచ రాజ్యాల కన్నింటికీ ప్రాతినిధ్యం ఉండాలి. సకల దేశాలతోను సహకారం, మైత్రిపొందడానికి మేం శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నాం అన్నారు.

అణ్వస్త్రాలపట్ల శ్రీ నెహ్రూ విధానాన్ని ఈయన హర్షించారు. భారతదేశంతో తాము సాధ్యమైనంతవరకూ సహకరిస్తామన్నారు.

'భారతదేశం నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామ్య విధానాన్ని అవలంబిస్తోంది, ఇప్పుడు ఆర్థిక ప్రణాళికలను అమలుచేయడంలో యీదేశ ప్రజలు నిమగ్నులైవున్నారు. ఇతరదేశాల సహాయ సహకారాలను మాదేశం పూర్తిగా వాంఛిస్తోంది. మన ఉభయులమధ్య, ఈ సహకార సన్నిహిత సంబంధాలు కలకాలం ఉండాలనే మాఅభిలాష' అని నెహ్రూ సమాధానం ఇచ్చారు.

ఎరువుల ఉత్పత్తికి గ్యాసు వినియోగం

బర్మా షెల్‌తో ప్రభుత్వం రాయబారం

న్యూఢిల్లీ, జూన్ 18: బొంబాయిలో రసాయనిక ఎరువుల ఉత్పత్తికి నూనెపుద్ది కర్మాగారం గ్యాసును వాడుటగూర్చి భారత ప్రభుత్వం, బర్మాషెల్ కంపెనీ మధ్య సంప్రదింపులు మరల త్వరలోనే ప్రారంభం కాగలవని తెలుస్తుంది.

ఇందునిమిత్తం ఉద్యోగులు, ఉత్పత్తి ఖరీదుకాటే ఉద్యోగులలో ఒకరాయబార సంఘాన్ని ప్రభుత్వం నియమించింది. సంప్రదింపులు ఢిల్లీలోగాని, బొంబాయిలోగాని జరగవచ్చని అనుకుంటున్నారు.

ఒకదశలో బర్మాషెల్ కంపెనీ ప్రభుత్వం ఇస్తామన్న ధరగిట్టుబాటుగా లేదని చెప్పి గ్యాసును సరఫరా చేయటానికి నిరాకరించింది. రసాయనిక ఎరువుల కర్మాగారాన్ని స్థాపించాలనే ఉద్దేశంకంటె పెనీకే వున్నట్లు కూడా తెలియజేసింది. ఇటీవల మనస్సు మార్చుకొని గ్యాసు సరఫరా చేయటానికి సంసిద్ధత వెలిబుచ్చింది. ప్రభుత్వం కోరుతున్న గ్యాసులో కొంతభాగాన్ని శుద్ధి కేంద్రంలోనే వేడిచేయటానికి వాడుతున్నారు, కంపెనీ అడుగుతున్న ధర ప్రభుత్వం ఇవ్వదలచిన దానికంటె కొంచెం ఎక్కువగా వుంది. ఈ ధర విషయంలోనే ఉద్యోగుల సంఘం బర్మాషెల్ కంపెనీతో రాయబారం కొనసాగిస్తారు. ఇదే విధంగా ప్రభుత్వం స్టాన్‌వక్ శుద్ధి కేంద్రంతో కూడా సంప్రదిస్తారు.

రాయబారాలు ఫలిస్తే ప్రభుత్వం బొంబాయిలో లక్ష టన్నుల నత్రజని, దానికి అయిదురెట్ల అమోనియం సల్ఫేటు ఉత్పత్తి అయ్యే ఎరువుల కర్మాగారాన్ని స్థాపించదలచింది.

పారిశ్రామిక పరిశోధనా కేంద్రాలు

ప్రభుత్వానికి జోక్యం కూడదని శ్రీ గర్లీ సూచన

మదరాసు, జూన్ 18: యుగోస్లేవియా తోళ్ళపరిశ్రమ సలహాదారుడు శ్రీ ఇ. గర్లీ ఇవ్వాళ చిన్నతరహా పరిశ్రమలకు సంబంధించిన ఆసియా దూరప్రాచ్య ఆర్థికవ్యవహారాల సంస్థ సమావేశంలో పారిశ్రామిక పరిశోధన కేంద్రాలపై ప్రభుత్వాల అజమాయిషీ ఉండకూడదనీ, వీలైతే ఆర్థికసహాయం కూడా వుండకూడదని సూచించారు.

పరిశోధనా కేంద్రానికి అనుబంధంగా వ్యాపార విభాగమును ఏర్పాటు చేయటం ద్వారా దీనిని సాధించవచ్చని ఆయన చెప్పారు. ఉచితసేవకు మెప్పు కూడా ఉండదని అన్నారు.

సమావేశం తోళ్ళపరిశ్రమ పరిశోధన సమన్వయంగూర్చి చర్చించింది. అంతకు పూర్వం వారివారి ప్రాంతాలలో జరుగుతున్న చిన్నతరహా పరిశ్రమలు గూర్చి ప్రభుత్వాల ప్రతినిధులు ఇచ్చిన నివేదికలను పరిశీలించారు.

తన సూచనను అమలు జరపటానికి కేంద్ర చర్మ పరిశోధనసంస్థ ఎంతైనా లాయక్‌గా వుందని శ్రీ గర్లీ చెప్పారు.

పారిశ్రామిక పరిశోధన కేంద్రాలు దీర్ఘ పరిశీలనా కార్యక్రమాలను విశ్వవిద్యాలయాలకు వదలిపెట్టి పరిశ్రమలకైనందిన సమస్యలపట్ల శ్రద్ధ వహించాలనికూడా శ్రీ గర్లీ అన్నారు.

'అణ్వాస్త్ర పరీక్షలు నిషేధించాలి'

యుగోస్లావియా పార్లమెంటు తీర్మానం

బెల్గ్రేడ్, జూన్ 18: అణ్వస్త్ర పరీక్షలు నిషేధించాలని కోరుతూ, యుగోస్లావియా పార్లమెంటు యివాళ ఏకగ్రీవంగా తీర్మానించింది.

పరీక్షలను ఆపక పోయినట్లయితే మానవజాతి భవిష్యత్తుకు ప్రమాదం ఘటిల్లే అవకాశం ఉన్నది గాబట్టి యీ పరీక్షలు జరిపే రాజ్యాలలో దేవికది మానవజాతికి, చరిత్రకు ఎంతో బాధ్యత వహించాల్సి ఉంటుందని, యీ తీర్మానంలో యుగోస్లావ్ పార్లమెంటు స్పష్టం చేసింది.

ఎవరితో పొత్తులేకుండా మూఅంతటమేము పరీక్షలు నిలుపుకొంటాం యీ రాజ్యాల్లో దేనికది ప్రకటిస్తే, మిగతా రాజ్యాలుకూడా యిదే విధంగా ప్రకటించవచ్చునని ఆశాభావం, యీ తీర్మానంలో వెల్లడించింది.

శాశ్వతమైన ఒప్పందం సాధ్యంగాకపోతే, అణ్వస్త్ర పరీక్షలను కొంతకాలం పాటైనా నిలుపుతూ ఒప్పందం కుదుర్చుకోడం మేలుఅని యీ పార్లమెంటు విజ్ఞప్తి చేసింది.

ప్రపంచంలో అన్నిరాజ్యాల పార్లమెంటు, ప్రభుత్వాలు, నాయకులు, ప్రపంచశాంతి, భద్రతను ఆకాంక్షించి, యీ అస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా నిషేధించడానికి కృషి చేయాలని కోరింది.

ఉపాధ్యక్షుడు అలెగ్జాండర్ రాంకో విక్ పార్లమెంటులో యీ తీర్మానం ప్రతిపాదిస్తూ ఈ అణ్వస్త్ర పరీక్షలు జరుపుతున్నందుకు ఆ ప్రరాజ్యాలకిపూర్తిబాధ్యత అనిఅన్నారు.

బుగ్గారం నియోజకవర్గం ఎన్నిక దావా

నగర సివిల్ కోర్టులో విచారణ

హైదరాబాదు, జూన్ 18: బుగ్గారం నియోజకవర్గం నుండి శాసనసభ ఎన్నికల్లో శ్రీ వెంకటేశ్వరరావు అభ్యర్థిత్వ పత్రాన్ని నిరాకరించటాన్ని సవాలుచేస్తూ ఆ నియోజకవర్గంనుండి శ్రీ మోహనరెడ్డి ఎన్నికను రద్దుచేయగోరుతూ శ్రీ నీలగిరి మురళీధరరావు అనే ఓటరు దాఖలుచేసిన ఎన్నికదావా నగర సివిల్ కోర్టు రెండవ అదనపు న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చింది. న్యాయమూర్తి సంజాయిషీ దాఖలు చేయటానికి ప్రతివాది మోహన్ రెడ్డికి జూన్ 24 వరకు వ్యవధి ఇచ్చారు.

ప్రయోక్తలు సి. శ్రీరాములు, ఎ. నరసింగరావు అర్జీదార్ల తరఫున వాదిస్తున్నారు.

ధాన్యంసత్వర రవాణామీ ఏర్పాట్లు

(1 వ పుట తరువాయి)

ప్రభుత్వ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు.

గిడ్డంగుల నిర్మాణం

హైదరాబాదు, జూన్ 19: రు 15 లక్షల ప్రారంభ పెట్టుబడితో ఆంధ్రప్రదేశ్ లో గిడ్డంగుల నిర్మాణసంస్థ ఆగస్టు నాటికి ఏర్పడి పనిచేస్తుందని రాష్ట్రప్రభుత్వ ప్రతినిధులలోఒకరుచెప్పారు. ఈ రు 15 లక్షల పెట్టుబడిని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చెరిసగమూ భరిస్తవి.

వ్యవసాయోత్పత్తులను నిలవచేసే గిడ్డంగులను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు నిర్మించే వీలును కలిపిస్తూ కేంద్రప్రభుత్వం కిందటి సంవత్సరం ఒక శాసనం చేసింది. అనట్టుం ప్రకారం రూపొందించి వలసిన నిబంధనల వ్యవహారం ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నది. నిబంధనలు తయారయినతరువాతనే గిడ్డంగుల నిర్మాణసంస్థ ఏర్పాటవుతుంది.

తన అధీనంలోని గిడ్డంగులను కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం స్వాధీనం చేస్తుంది. వాటి ఖర్చును గిడ్డంగుల నిర్మాణసంస్థ పెట్టుబడిసంస్థ పెట్టుబడిలో రాష్ట్రప్రభుత్వం వాటారు 7½ లక్షులలో జమకట్టారు.

గిడ్డంగుల నిర్వహణసంస్థ ఏర్పాటైనతరువాత రామమూర్తిమైన అప్పెరు రైతులు తాము పండించే పంటలను చక్కటి గిడ్డంగులలో నిలవచేసే వీలుంటుంది. గిట్టుబాటు ధరలకు రైతులు తమ పంటలను అమ్మే సౌకర్యాన్ని కూడా ఈ సంస్థ ఏర్పాటు చేస్తుంది. సహకార పద్ధతులలో క్రయవిక్రయ సౌకర్యాలను కూడా ఈసంస్థ ఏర్పాటు చేస్తుంది.

రైలుకిందపడి స్త్రీ మరణం

అనకాపల్లి, జూన్ 16: జనతా ఎక్స్‌ప్రెస్ ఇవాళ్ళ శారదానది వంతెనను దాటి వస్తూండగా 55 సంవత్సరాల ఒక స్త్రీ పొరపాటున దానికింద పడి మరణించింది. పాలంనుంచి ఆమె తిరిగి వస్తున్నదట. రైలుమార్గాన్ని దాటబోతుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

సంపాదకునకు లేఖ:

అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు

విద్యామంత్రి ప్రకటనపట్ల సమర్థన

శ్రీ పట్టాభిరామారావుగారన్నట్లు నవ్యసాహిత్య పరిషత్తు ఉద్భవించి దశాబ్దంలో కొంత నూతన చైతన్యాన్ని కల్గించింది. కాకినాడ ఆంధ్రసాహిత్య పరిషత్తు వున్నదంటే దానిసేవ కేవలం గ్రాంథికోద్యమానికి మాత్రమే పరిమితమైనదైనాత్రోసివేయదగింది గాదు. అలాగే హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తుకూడా కొంతకాలంగా గణనీయమైన సేవచేస్తూంది. ఇటీవల గుడివాడలో డాక్టరు అడుసుమిల్లి వారాయణరావుగారి అధ్యక్షతన ఈ నలందా కావ్యాల నవలల రచనలలో పోటీజరపడంద్వారా ఆంధ్రసాహిత్యరంగంలో క్రొత్తపిలుపును చూపుతున్నది. నలంద పక్షాన ఆగస్టునుంచీ ఒక ప్రాచ్య కళాశాలను నడపడానికి అధ్యక్షులు వారాయణరావుగారు విపులమైన సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆంధ్ర నలంద కేవలం గుడివాడ పట్టణానికిమాత్రమే పరిమితమై వుండాలని మాఅభిప్రాయం కాదు. ఆంధ్రదేశవ్యాప్తంగా దీన్ని రెండు మూడు సంవత్సరాలలో విస్తృతపరిచి రాష్ట్రసంస్థ చేయాలనే అభిప్రాయం వున్నది. అంతేకాదు నలందాధ్యక్షులు జీవితకాలంలో ఆ సంస్థ కొక విశ్వవిద్యాలయం కూడా అవతరింప చేయాలని గాఢంగా వాంఛిస్తున్నాము. ఆంధ్ర నలంద ఎంతవిస్తృతిని పొందినా నలందగానే నేవుంటుంది. అయితే అన్నిసంస్థలకువలెనే దానికీ ప్రభుత్వసహాయం లభిస్తుందనుకుంటాను. నలంద ఎంతైనా వృద్ధికెదుగుతుంది. కాని మా నలందను ఆంధ్రదేశానికి చెందిన ఏకైక సాహిత్య సంస్థగా పరిగణించాలని ప్రభుత్వాన్ని మేమెన్నడూ కోరము. వ్యక్తుల ప్రాబల్యంపై నెలకొన సంస్థలు ప్రభుత్వాధికార సంస్థలు కారాదని నా అభిప్రాయం. శ్రీ పట్టాభిరామారావుగారి ప్రకటన న్యాయసమ్మతిమైనది. కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణమైనది. కేంద్రప్రభుత్వం లలితకళా సాహిత్య అకాడమీని స్థాపించిందంటే తానా పని స్వయంగా చేసింది. ఎవరో కొందరు వ్యక్తులు స్థాపించిన సంస్థను ప్రభుత్వ సంస్థగా అంగీకరించి ముద్రవేయడం జరగలేదు. మన విద్యాశాఖామాత్యులు కూడా కేంద్రాన్ని అనుసరించి రాష్ట్రప్రభుత్వపక్షాన ప్రత్యేకంగా సంగీత సాహిత్య అకాడమీని స్థాపించాలని నిర్ణయించడం శ్రేయస్కరం. పైగా పేటుసంస్థను ప్రభుత్వ సంస్థగా స్థరించడం సాధ్యంకాదన్న శ్రీ పట్టాభిరామారావుగారి ప్రకటన దూరదృష్టితోను విశాలహృదయంతోను చేయబడింది. శ్రీ పట్టాభి రామారావుగారు సంగీతసాహిత్య అకాడమీస్థాపన విషయమై తమకున్న ఆలోచనలకు ఒక రూపాన్నిచ్చి సాహిత్యసేవలో తండ్రిని మించిన కొడుకు కాగలరని ఆశిస్తున్నాను.

వాఙ్మయ మహాభక్తుడు
వడ్లమూడి గోపాలకృష్ణయ్య.

* * *

విద్యామంత్రి ప్రమేయం

ఆర్యా, అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తుకి సెలపురుడు వెళ్ళకుండానే విద్యామంత్రి చనుబాల మీద నిషేధం పెట్టేసూచన ప్రకటించటం ఆశావాదులయిన సారస్వతేయులకు ఆనందాన్నే కలిగించింది. కేంద్ర ప్రభుత్వంలో పలుకుబడి కలవారే గాక రాష్ట్రప్రభుత్వాలలో పలుకుబడి కలవారు కూడా తమ తమ భాషాభ్యుదయానికి చిరకాల కృషి సాగిస్తూనే ఉన్నారు!

అఖిలాంధ్ర సాహిత్యపరిషత్తు ఆంధ్రదేశానికంతకూ ప్రాతినిధ్యం వహించదనటం ఏం సొగసుగా ఉందీ! పైగా ఏనాడో జీర్ణించిన నవ్యసాహిత్య పరిషత్తూ, కొందరి కాలక్షేపోపన్యాసాల కోసం అవతరించిన కవిపండిత పరిషత్తూ (కాకినాడ) మంత్రివర్యులకు ఘనంగా కనిపించటంలో వారి దృష్టి నైశిత్యం గోచరించదా. చిరకాలం నుండి నిర్మాణయుతంగా సారస్వతసేవ చేస్తున్న ఆంధ్ర సాహిత్య పరిషత్తు పేరు కూడా మంత్రిగారికి తెలీదనటం సాహసమవుతుందా.

ఈ లెఖ్ఖన చూస్తే ప్రభుత్వం అందరికీ ప్రాతినిధ్యం వహిస్తుందా? ఆయుధాలకి శక్తి హస్తవ్యస్తమయిందనక పరిపాలన సాగుతున్నది. అంతే గద!

అందరినీ చేరదీసి కూడగట్టుకోవటమనేది ఈ యుగంలో కొందు ఏయుగంలోనూ సాగేది కొందు. అసలు విద్యాశాఖామంత్రి అఖిలాంధ్ర సాహిత్య పరిషత్తుని గూర్చిన వివరాలు ప్రజాప్రతినిధులయిన పరిషత్కార్యవర్గాన్ని అడిగి తెలిసికొని ఉంటే ఈ ప్రకటన యింత యిదిగా వచ్చేది కాదే మో. భారత సాహిత్య సంస్థకి ప్రతినిధుల్ని నూచించేటప్పుడు మంత్రి ఎవరితో సంప్రదించారు? పైగా ప్రభుత్వం తరఫున ఆర్థికమంత్రీ, రసజ్ఞుడూ అయిన గోపాలరెడ్డికి గౌరవపీఠం యిచ్చారే... శాసనసభ సభాపతి కార్యక్రమం అంతా దగ్గర ఉండి తిలకించారే. ఈ ఉభయులతో సయినా విద్యామంత్రి సంప్రదించారా? చిరకాలానికి ఒక రూపం ఏర్పడుచుకోబోతూన్న సాహిత్యపరిషత్తులోకి అనవసర రాజకీయాలేవో దూర్చటానికి ప్రయత్నించటం కంటె మంత్రి తమ దృక్పథాన్ని మార్చుకొని యథాశక్తిగా సహకరించగలిగితే ధన్యులం. అలాగే పక్షంలో పరిషత్తు కార్యకలాపాలకు అడ్డుపడకుండా ఉండగలరని నిశ్చయిస్తాను.

"అభిర్లంఘితయేవ వానరభటైః.
ఇట్లు,
ఉపద్రష్ట.

* * *

ఆస్థాన శిల్పాచార్యుని నియమించాలి

ఆర్యా, కవులనూ, కళాకారులనూ సారస్వతాన్

వెనుకబడిన దేశాలకు సహాయం

రష్యా సంసిద్ధత

జెనీవా, జూన్ [illegible] వెనుకబడిన దేశాలకు ఎంతో [illegible] నిర్బంధాలు లేకుండా [illegible] సహాయం చేసేందుకు రష్యా సంసిద్ధంగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ [illegible] కూటాడుతూ సోవియట్ ప్రతినిధి అనుకుయునియన్ [illegible] తెలిపారు. [illegible] కంగా వెనుకబడిన [illegible], పశ్చిమ ఐరోపా, తూర్పుఐరోపా, [illegible] ఆఫ్రికా, దక్షిణ అమెరికా రాజ్యాలకు అంతర్జాతీయ కార్మికసంస్థ సహాయం చేయాలన్నారు.

రష్యా నుండి ఈజిప్టుకు జలాంతర్గాముల రాక

కైరో, జూన్ 18: రష్యా నుండి ఈజిప్టు కొన్ని జలాంతర్గాములు ఈజిప్టు నావికాదళంలో చేరాయని పత్రికలు మూసియా నాస్సర్ పంపిన ప్రకటించింది.

అల్జీరియాలో 25 మంది దేశభక్తుల వధ

ఆల్జీర్స్, జూన్, 18: పశ్చిమ అల్జీరియాలోని ఓరాన్ ప్రాంతంలో 25 మంది దేశభక్తులను ఫ్రెంచి సైనికదళ నిర్బంధాలను తొలగించుకున్న అనంతరం హత్యచేశారు. మరో 67 మందిని నిర్బంధితులను చేశారు. బ్రిటన్ ఆదేశంలో ఒక ఆస్పత్రిలోనికి తీసికొన్నారు. వీరిలో కొద్దిమంది 10 లక్షల పౌండ్లకు పైగా ఎంతో మందుకుండు సామగ్రి కూడా చేసింది. దీనితో ఫ్రాన్సుకు వేడి పుట్టుకు పోరికిందని ఫ్రెంచి సైనిక వర్గాలవారన్నారు. అంటున్నారు. టిబెస్సా నుండి వస్తున్న ఒక ప్రయాణీకుల రైలును దేశభక్తుల అడ్డగించగా, రైలులోని సైనికుల కాల్పులు జరిపిందట. ఆ సమయంలో ఒక్క ఫ్రాన్సులోనే కాదు, ఈ ఒకరు మరణించడం, ఒకరు గాయపడడం పట్టడం; పశ్చిమజర్మనీలోగూడా జరిగిందట. తక్కినవారు పారిపోయారట. తానుగూడా పారిపోయారట.

ముందు ప్రేలుడువల్ల బాట్నా నుండ్రి అనుసరించడానికి సిద్ధంగా వున్నా రన్నే ప్రయాణీకుల బండిలో ఐదుగురుని పశ్చిమ జర్మనీ విదేశాంగశాఖ గాయపడ్డారట. అనేక పెట్టెలు క్రిందుద్యోగులు నేడు ప్రకటించారు. పడిపోయాయట కూడా.

తమ సెదుర్గాన్ని ఇరవై మందిఇప్పుడు దిగామని, చైనా వ్యాపార శిభక్తులతో బిందుగుర సభ్యులుగల ఒకసంఘంలోని తక్కినవదేశాలతో మాట్లాడి ఫ్రెంచి కుటుంబం బాలుగంటలపాటు దోపిడీ చేసుకున్న తర్వాత నే రాడిందట.

నాసర్‌కు ఐక్ సందేశం

వాషింగ్టన్, జూన్ 18: ఈజిప్టు జాతీయ దినోత్సవ సందర్భంలో ఈజిప్టు అధ్యక్షుడు నాసర్‌కు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సందేశం పంపించారు.

సూయజ్ కాలువలో 51 నౌకల ప్రయాణం

కైరో, జూన్ 18: ఈ రోజు సూయజ్ కాలువద్వారా 51 నౌకలు ప్రయాణం చేశాయి. ఈ కాలువను [illegible] ప్రారంభించాక, ఇన్ని నౌకలు ప్రయాణం చేయడం ఇదే ప్రథమం. ఈమధ్య వచ్చిన బాటిలో ఒక ఫ్రెంచి నౌకకూడా ఉంది. జాతీయం చేశాక ఈ కాలువద్వారా వచ్చిన మొదటి ఫ్రెంచినౌక ఇదే.

ఇరాక్‌లో నూతన ప్రభుత్వ స్థాపన

బాగ్దాద్, జూన్ 18: ఇరాక్‌లో అబీజాదవ్ నూతన ప్రభుత్వాన్ని నెలకొల్పారు. తనయన మంత్రివర్గం జాబితాను రాజకీయ రేపు సమర్పిస్తారు. ఇది వరలో ఈయన అనేక మార్లు ప్రధానిగా ఉన్నారు. ఈయనవయస్సు 64 ఏండ్లు.

అనారోగ్య కారణంగా ప్రధాని పదవిని వదిలివేసిన నూరిఅల్ సయీద్ స్థానాన్ని తదాత్, మంత్రివర్గ నిర్మాణ బాధ్యతనుజాదవ్‌కు ఇరాక్ రాజు అప్పగించారు.

ఆరోగ్య పరీక్షలకోసం శ్రీ సయీద్ 30 వ తేదీన యూరప్‌కు వెళ్లాలని భావిస్తున్నారు. ఈయన ఈనెల 8 వ తేదీ ప్రధానిపదవికి రాజీనామా ఇచ్చారు.

CONCESSION SALE

AT EVEN LESS THAN HALF PRICE

FOR ONE WEEK ONLY

EICH GYA 5 YEARS

GIMAN ALARM 30/-12/-

UPERIOR 36/-14/-

POCKET WATCH 28/-11/-

SUPERIO RADIUM 26/-13/-

NO.57 SIZE 10½

5 JEWELSOLD GOLD 42/-20/-

15 JEWELSOLD GOLD 62/-30/-

15 JEWELS 5 10 MICRONS 72/-35/-

NO.58 SIZE 7½

5 JEWELSOLD GOLD 62/-30/-

15 JEWEROLD GOLD 72/-35/-

15 JEWEL 5 10 MICRONS 85/-40/-



NO.59 SIZE 10½

15 JEWEWATER PROOF 80/-35/-

21 JEWEWATER PROOF 96/-45/-

51 MODFOUNTAINPEN 16/-7/-

RAJA N GERMANY 14/-6/-

PILOTJDEL 30/-12/-DOZEN

EVERSRPMODEL 15/-6/-DOZEN

FREBDIA WATCH CO.

P.O.B. NO.6724. CAL. 7

చైనాతో వ్యాపారానికి ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీల సంసిద్ధత

బ్రిటన్ మార్గాన్నే అనుసరించాలని ఈ రెండు రాజ్యాల ఆలోచన

పారిస్, జూన్ 18: ఈ వారాంతంలోగా ఫ్రాన్సుగూడా చైనాతో వ్యాపారం విషయంలో బ్రిటన్ మార్గాన్ని అనుసరించడానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది. అయితే చైనాతో వ్యాపారం చెయ్యడానికివున్న నిర్బంధాలను బ్రిటన్ అంతగా తొలగిస్తుందో, తొలగించదో మాత్రం ఇంకా తెలియరావడంలేదు. రష్యాలో చేస్తున్న పద్ధతిలోనే చైనాతో వ్యాపారం చెయ్యడానికి బ్రిటన్ నిశ్చయించుకుంది.

అయితే ఫ్రెంచి వ్యాపారస్తులు చెబుతున్నదాన్నిబట్టి, ఫ్రాన్సుగూడా చైనాకు ట్రక్కులు, ట్రాక్టర్లు, యంత్రాలు, విద్యుత్పరికరాలు అమ్మడానికి ఈ వ్యాపారాన్ని పెంచుకోడానికి సిద్ధంగా వున్నట్లుమాత్రం తెలుస్తోంది.

చైనాతో వ్యాపారం విషయంలో పశ్చిమ జర్మనీ వైఖరి ఇంకా అస్పష్టంగానే ఉన్నారు. ఈ దేశాలు చేయవలసిన 75కోట్ల పౌనల మేరకు తమ బడ్జెట్‌లోలోటుందన్నారు.

'రాన్, బ్రిటన్ ఒప్పందం ప్రకారం క్కడి ఆఖరు బ్రిటిష్ దళం జూన్ 7వ తేదీ బాటికి వెళ్ళిపోతుందనారు.

ఆ రాజుల, అధిపతుల సమావేశం జరగు తమకు అభిమతమే అన్నారు.

ఆఖాఖాకు అనారోగ్యం

కైరో, జూన్ 18: ఇస్మయిలీ ముస్లిం నాయకుడు ఆగాఖాన్ విశ్రాంతంగా పారిస్ నుండి ఇక్కడికివచ్చారు. ఈయన ఆరోగ్యం బాగోనందువల్ల, ఇక్కడ కొద్దిమైళ్ళదూరంలో నివెర్నోర్స్‌లోని ఆయన విశ్రాంతి గృహాన్ని తీసికొనివెళ్లారు. ఈయన భార్య గం, ఫ్రెంచి హృద్రోగ నిపుణుడు, ఈయన కుమారుడు కూడా వచ్చారు.

కొత్త ఫ్రెంచిప్రధానికి పార్లమెంటు మద్దతు

పారిస్, జూన్ 18: క్రొత్త పన్నులకు, వ్యయానికి తీసికోవలసిన చర్యలకు ప్రథమస్థానం ఈయాలన్న ఫ్రెంచిప్రధాని బూర్జమనోరి ప్రతిపాదనను ఫ్రెంచిపార్లమెంటు 27 ఓట్ల తేడాతో అంగీకరించింది. ఈవిధానాలపై పార్లమెంటులో శుక్రవారం వాడు చర్చ ప్రారంభమై, నాలుగు రోజులు జరుగుతుంది.

ఇటలీలో ప్రభుత్వ స్థాపనకు సన్నాహం

రోం, జూన్ 18: ఇటలీలో నూతన ప్రభుత్వాన్ని స్థాపించే బాధ్యతను క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ నాయకుడు శ్రీ ఫాన్‌ఫానికి అధ్యక్షుడు గ్రాంచీ అప్పగించారు. గతంలో పదేళ్ళపాటు మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించిన నాలుగు పక్షాలతోను సంప్రదింపులు జరుపుతానని శ్రీ ఫాన్‌ఫాని తెలిపారు. ఇక పది నెలల్లో ఇటలీలో ఎన్నికలు జరుగుతాయి. దేశంలో తమ ప్రతిష్ఠను న్యూనపరిచే ప్రభుత్వంలో చేరడానికి ఏ పక్షానికి ఆ పక్షమే అంగీకరించడం లేదు.

గమనిక

జూన్ 19 వ తేదీ పత్రికలో వినిమయ చిత్రకారులకు వ్యవకరణ నికేతన్ చేసిన సన్మాన చిత్రంలో స్వాతి పత్రాలు పంపించిన శ్రీ టి. రామచంద్రరావు అని గమనించ కోరుచున్నాము.

గాజా సరిహద్దులో సమితిదళాల కాల్పులు

ఇద్దరు అరబ్‌ల మరణం

కైరో, జూన్ 18: గాజాయుద్ధ విరమణ సరిహద్దును పరిపాలిస్తున్న ఆరుగురు అరబ్‌లు సమితిదళం పై కత్తిపిడి పిడి సంధువల్ల, ఈదళానికి చెందిన డెన్మార్క్, నార్వేసభ్యులు కాల్పులు జరిపాయి. ఇందువల్ల ఇద్దరుఅరబ్‌లు మరణించారు. మరో అరబ్‌ను సమితిదళం తమ అధీనంలోనికి తీసికొంది. పనిపోయిన ఇద్దరూ కాకీదుస్తులలో ఉన్నారు. సమితిదళం కాల్పులవల్ల మరణించిన వారిసంఖ్య ఈ ఇద్దరితోనూ కలిపి నాలుగయింది. పైపరిస్థితులలో కాల్పులు జరపవలసి వచ్చిందని, అందువల్ల ఇద్దరు అరబ్‌లు మరణించారనీ సమితిదళ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

జపాన్‌కు అమెరికా సైనికుని ఒప్పగింత

రాజ్యాంగబద్ధంకాదని ఫెడరల్ కోర్టు తీర్పు

వాషింగ్టన్, జూన్ 18: ఒక జపాన్ స్త్రీ మరణసందర్భంలో అమెరికా సైనికుడు జిరార్డ్‌ను జపాన్‌కు అప్పగించడం అమెరికా రాజ్యాంగానికి విరుద్ధమనీ, ఇలాచేయడం రాజ్యాంగం ఇచ్చిన సౌరమాక్కులను భంగంచేయడమేనని ఫెడరల్ న్యాయమూర్తి జోసెఫ్ మాక్ గారబీ తీర్పుఇచ్చారు. జపాన్ న్యాయస్థానం విచారణచేసేందుకు ఈ సైనికుని జపాన్ అధీనం చేయాలని అమెరికా నిర్ణయించింది.

ఈతనిని అమెరికాకు తీసికొనిరావాలని సైనికుని న్యాయవాది పెట్టిన దరఖాస్తును న్యాయమూర్తి త్రోసివేస్తూ, పైరీతిని తీర్పుఇచ్చారు.

నెవడాలో నాల్గవ అణ్వస్త్రం ప్రేలుడు

నెవడా, జూన్ 18: నెవడాలో అమెరికా అణుశక్తి పరిశోధకసంఘం నాలుగవ అణ్వస్త్రాన్ని నేడు ప్రేల్చింది. భారతకాలమానం ప్రకారం దీనిని 5 గంటల 15 నిమిషాలకు ప్రేల్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రేల్చిన సాధారణ బాంబు వంటిదేనని కొంతమంది అంటున్నారు.

నీగ్రోలకు పౌరహక్కులు

ఐసెన్‌హోవర్ బిల్లుకు ప్రతినిధులసభ ఆమోదం

వాషింగ్టన్, జూన్ 18: నీగ్రోలకు కొన్ని పౌరహక్కులనిస్తూ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సూచించిన బిల్లును ప్రజా ప్రతినిధుల సభ ఆమోదించింది. ఈ బిల్లులో న్యాయ విచారణకు అవకాశం కల్పించేటట్లు దక్షిణరాష్ట్ర సభ్యుడొకరు ప్రతిపాదించిన సవరణను సభ త్రోసివేసింది.

అణుశక్తి సంఘంలో అమెరికా సభ్యత్వం

వాషింగ్టన్, జూన్ 18: అంతర్జాతీయ అణుశక్తి సంఘంలో అమెరికా సభ్యత్వాన్ని సెనేట్ సభ ఆమోదించింది. ఈ సంఘంలో 80 రాజ్యాలు సభ్యులుగా ఉన్నాయి. ఈ ఆమోదానికి అనుకూలంగా 67, ప్రతికూలంగా 19 ఓట్లు వచ్చాయి. సెనేట్‌లో ఆమోదం కావడానికి మూడింట రెండు వంతులమంది అంగీకరించవలసిఉంది. ఇప్పుడు దీనికన్నా ఎక్కువమంది ఆమోదించారు. ఈ విషయాన్ని ప్రజా ప్రతినిధుల సభ పరిశీలించవలసిన పనిలేదు. కాంగ్రెస్ అనుమతి లేకుండా ఈ సంఘానికి అణుశక్తికి సంబంధించిన విషయాలను అధ్యక్షుడు తెలియజేయరాదన్న ఒక రిపబ్లికన్ సభ్యుని ప్రతిపాదనను సెనేట్ త్రోసివేసింది.

గూండాల చట్టాన్ని అమలుచేయాలి

ఢక్కామహిళల కోరిక

ఢక్కా, జూన్ 18: దుష్టులు స్త్రీలను హింసించకుండా అదుపుచేయటానికి వెంటనే ప్రభుత్వం గూండాల చట్టాన్ని అమలుపర్చాలని ఢక్కా మహిళలు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

ఇటీవల స్త్రీలను అసమాంతరంగా హింసించిన సంఘటనలను పరిశీలించటానికిగాను మొట్టమొదటిసారిగా వివిధ సంస్థలకుచెందిన స్త్రీలు సమావేశం జరిపారు.

ఖర్చుపై విధించే పన్నులో సర్దుబాట్లు

(1 వ పుట తరువాయి)

కృషిలో, యీ పన్నులు ఒకభాగం మాత్రమే అన్నారు.

పారిశ్రామికుల విజ్ఞప్తి

భారత పారిశ్రామిక వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ బాబూభాయ్ సం. చినాయ్ నాయకత్వాన యీ రాయబారవర్గం శ్రీ కృష్ణమాచారిని కలుసుకొన్నది.

శ్రీ బాబూభాయ్‌చినాయ్, స్వయంగా కలుసుకొని మాట్లాడితే అనుకూలంగా తమ కిచ్చినందుకు ఆర్థికమంత్రికి కృతజ్ఞత తెలిపారు.

దేశంలో పరపతి కష్టంగా ఉండడం, విదేశీద్రవ్యం లభించకపోవడం, ధరలు పెరగడం, వీటి పర్యవసానంగా ఇప్పటి ఆర్థిక పరిస్థితిని శ్రీ బాబూభాయ్ ప్రస్తావించారు.

సంపదపై పన్ను

ఇటీవలి కొత్త పన్నులు ముఖ్యంగా సంపదపై పన్నువల్ల ఉత్పత్తి దెబ్బతింటుందని ఆయన అన్నారు. కంపెనీలపై యీ పన్నుభారం రెండింతలు ఉంటుంది. దీనితో పరిశ్రమలకు పెట్టుబడి పెట్టే ఉత్సాహం తగ్గుతుంది. దేశంలో సంపద ఉత్పత్తి మందగిస్తుంది" అని శ్రీ బాబూభాయ్ హెచ్చరించారు.

జీతాలు పాటాలపై పన్నురేటు పెంచడంవల్ల కలిగే ఫలితాలనుకూడా ఆయన ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం యేచర్యలు తీసుకొన్నా యింతవరకు భారత పారిశ్రామిక వాణిజ్యమండలి, నిర్మాణాత్మకమైన ధోరణి అవలంభిస్తున్నది. ఈ పన్నుల విషయంలోకూడా అదేవైఖరి అవలంబించాలని మా అభిమతం కాబట్టి ప్రభుత్వము, ఆర్థికమంత్రి కూడా యిదే విధంగా, వ్యాపారవర్గాల భయాందోళనలను గమనిస్తారని మా ఆశ" అని శ్రీ బాబూభాయ్ విజ్ఞప్తి చేశారు.

ఖర్చు పన్నులో కొంత వినహాయింపు చేయాలి

శ్రీ జి. డి. బిర్లా, అతిగడ్డుగా ఉన్న పరపతిస్థితిని గురించి ప్రస్తావించారు. పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేసే పథకాన్ని (రీఫైనాన్స్ కార్పొరేషన్) నెలకొల్పడము; భారత పారిశ్రామిక ఆర్థిక సహాయసంస్థ హామీలిచ్చేందుకు ఒక పథకాన్ని తలపెట్టడము యీ మొదలైన చర్యల ద్వారా పరపతి పరిస్థితిని కొంచెం సుళువుచేయడానికి ప్రయత్నిస్తున్నందుకు శ్రీ బిర్లా సంతోషించారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలు తీసుకొంటున్నదంటే, పరిస్థితి యెలా ఉన్నదీ గ్రహించడమే గాక, ప్రణాళికలోని లక్ష్యాలను సాధించడానికి ప్రాధాన్యీకరంగానికి కూడా తోడ్పడాలని ప్రభుత్వం ఆత్రంగా ఉన్నట్టు స్పష్టమౌతున్నదని ఆయన అన్నారు. ప్రణాళికను నెమ్మదినెమ్మదిగా అమలుజరపాలనే సూచనలనుగురించి మాట్లాడుతూ, యిదివరకే నిశ్చయించుకున్న పనులను, చేసుకొన్న ఒప్పందాలను పాటించి అమలుజరపాల్సిందేనని, పరపతిగడ్డుపరిస్థితిమూలంగా ఉత్పత్తి దెబ్బతినేట్టు చేయరాదని శ్రీ బిర్లా హెచ్చరించారు. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో వ్యాపారవర్గం, తమకు నిర్ణయించిన లక్ష్యాలను సాధించగలిగిందంటే, అందుకు, ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి అప్పుడు వాణిజ్య,పరిశ్రమలశాఖమంత్రిగా యిచ్చిచేయూతే కారణమని, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధికి, యిదివరకు మాదిరితోడ్పడి, ప్రణాళికలక్ష్యాలు సిద్ధించేట్లుచూస్తారని నమ్మకం అని శ్రీ బిర్లా అన్నారు.

సంపద, ఖర్చు పన్నులు

కంపెనీలపై సంపదపన్ను పంగతి చెబుతూ, యిందువల్ల ఉత్పత్తికి వినియోగపడే సంపద కొంత వెనుకపడుతుందన్నారు. వ్యక్తులనుండి యీపన్ను వసూలుచేయడంలో అధికారులుజాలా బాధలు కలిగిస్తారనేభయం చాలా మందికి ఉన్నదని, సంపదపన్ను విధించేటప్పుడు, స్వంత వస్తువులు మొదలైన చిన్న చిన్న జాబితాని మినహాయించాలని, అదేవిధంగా ఖర్చుపై పన్ను మదింపుచేసేటప్పుడు కొన్నిబాపతుల ఖర్చులు మినహాయించాలని శ్రీ బిర్లా సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గీ ఏండ్లకూ పన్నులపద్ధతి యేవిధంగా ఉండేదీ తాను నిర్దేశించనని ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పిన విషయాన్ని ప్రస్తావించి, దీన్ని బాగా ప్రచారంలోకి తేవాలని కోరారు.

ఆర్థికమంత్రితో సర్వులసమయంలో, శ్రీయుతులు కస్తూర్భాయ్ లాల్‌భాయ్, ఎస్. పి. జైన్, బి. ఎల్. జలాల్, బి. పి. సింఘ్ రాయ్ (కలకత్తా వాణిజ్యమండలి అధ్యక్షులు), జి. పి. కపాడి (బొంబాయి వర్తక మండలి ఉపాధ్యక్షులు), ఎం. ఆర్. రూయా (తూర్పుఇండియా కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు), డి. సి. గోయెంకా (ఇండియన్ జూటమిల్లుల సంఘాధ్యక్షులు), రిజర్వుబ్యాంకు గవర్నరు హెచ్. వి. ఆర్. అయ్యంగార్, ఆర్థికమంత్రి ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎం. పటేల్, డిప్టుటీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అధ్యక్షులు పి. సి. భట్టాచార్య ప్రభృతులు హాజరుగా ఉన్నారు.

భారత ప్రధానికి ఫిన్లెండు ప్రజల వాత్సల్య భరిత స్వాగతం

శాంతికొరకు శ్రీ నెహ్రూ చేస్తున్న కృషికి సర్వత్రా ప్రశంస

హెల్‌సింకి, జూన్ 18: ఫిన్లండు శ్రీ నెహ్రూకు ఇచ్చిన స్వాగతం, ఆ ప్రజలు ఆయనయందు ప్రదర్శించిన గౌరవ ప్రేమ మర్యాదలు, భారత దేశంలో ఆయనకు లభించే స్వాగత ప్రేమగౌరవమర్యాదలతో తుల్యమై అతిశయించాయి. ఫిన్లండు ప్రజలు, భారతప్రజలు నెహ్రూను మన్నించినట్లు మన్నించారు. మామూలు హస్తచాలనతోను, కరతాళధ్వనులతోనుగాక, జయజయధ్వానాలతో సముత్సాహంతో, స్వాగతం ఇచ్చారు. శ్రీ నెహ్రూగూడా ఆ ప్రజలను అట్లాగే మన్నించారు.

నేడు శ్రీ నెహ్రూ ఫిన్లండు పార్లమెంటును దర్శించారు. దేశాధ్యక్షుణ్ణి చూచారు. దేశాధ్యక్షునితోను, మంత్రులతోను వందారగించారు. ప్రభుత్వం నడిపిస్తున్న ఫలహారశాలను చూచారు. ఇక్కడే భారత సమ్మేళన సంఘంవారు ప్రధానమంత్రిని సన్మానించారు. ఆ తర్వాత ఆయన శిశు వైద్యశాల పరిశీలించారు.

ఫిన్లండ్ పార్లమెంటు సభాపతి శ్రీ భాగర్ హోం శ్రీ నెహ్రూను సన్మానించారు. ఈ సందర్భంలో మాట్లాడుతూ ఫిన్లండును ఆశ్చర్యపరంగా పర్శించారు. ప్రపంచ రాజ్యాలమధ్య స్నేహ సౌహార్దాన్ను భావాలను నిల్పడానికి ఈ ద్వీపం చెయ్యగలిగింది ఎంతైనా వున్నదన్నారు.

శ్రీ నెహ్రూ ఈలా అన్నారు: శాంతి గూర్చిన మీ భావాలు మాకు నచ్చాయి. మీదేశం అంటే మాకు ఎంతో గౌరవం వుంది. మీ ప్రజలు ధైర్యవంతులు. వారి కృషి అసీయమైంది. మీరు ఎన్నో కష్టాలుపడ్డారు. ఆ కష్టాలను ధైర్యంతో ఎదుర్కొన్నారు"

శ్రీ భాగర్ హోం, శ్రీ నెహ్రూకు స్వాగతం చెబుతూ, భారతదేశం శాంతి కాముకత్వాన్ని మెచ్చుకున్నారు. శాంతికాముకమైన భారతదేశం మహా ప్రతినిధి శ్రీ నెహ్రూకు స్వాగతం చెబుతున్నామన్నారు. "అన్ని దేశాలతో కలిసి పనిచెయ్యడంలోను, ప్రపంచంలో వివిధ రాజ్యాలమధ్య స్నేహాసంబంధాలను నెలకొల్పడంలోను, అంతర్జాతీయ రాజకీయాలలో సమాన సౌహార్దభావాలను ప్రవేశపెట్టడంలోను భారతదేశం చేస్తున్న కృషి అపారమైంది అన్నారు.

ఉత్సాహం వుంటే ఎట్టి కష్టాన్నైనా దాటవచ్చు

భారత సమ్మేళన సంఘం ఏర్పాటు చేసిన సన్మాన సభలో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ ఫిన్లండు ప్రజలకు జేజేలు పల్కారు: "నేను ఫిన్లండు ప్రజలకు జేజేలు పల్కడలచుకున్నాను. వారు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్నారు. కాని ఉత్సాహభరితులైన వారికి, ఎటువంటి కష్టము, ఒక లెక్కలోకిరాదు. అటువంటి ప్రజలు ధైర్యంతో ఎటువంటి కష్టాన్నైనా సరే ఎదుర్కొన జాలుతారు. ఆ కష్టాన్ని గడిచి, గట్టెక్కుతారు" అన్నారు.

డెన్మార్క్‌నుంచి శ్రీ నెహ్రూ విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన విమానం అనుకున్న దానికంటే 12 నిమిషాలు ముందుగా వచ్చింది. స్వాగతపు టేర్పాట్లు తల్లక్రిందులు కాకుండా ఆవిమానాన్ని ఆకాశంలోనే ఆ 12 నిమిషాలు ఎగురనిచ్చారు. ఆ ఎగిరిన అంతసేపు ఆవిమానం ఫిన్లండులోని సరస్సుల మీదుగా, అడవుల మీదుగా ఎగిరింది. ఆఅనంతరం హెల్సింకివిమానాశ్రయంలో వాలింది. ఫిన్లండు ప్రధాని శ్రీ వీనోసుక్సలైనన్, విదేశాంగమంత్రి జోహాన్నెస్ విరోలైనెన్; భారతరాయబారి శ్రీ ఛోప్రా, ప్రధాన మంత్రికి స్వాగతం ఇచ్చారు. ఫిన్లండు పదాతిబలం గౌరవాభివందనం చేసింది. ఈ కార్యక్రమం అంతా పూర్తిఅయిన అనంతరం శ్రీ నెహ్రూ హోటల్ వాకూనాకు తరలి వెళ్లారు. అందులో వేడిగా అంతిస్తులో ప్రధాన మంత్రికి విడిది ఏర్పాటుచేశారు. శ్రీ నెహ్రూకు ఫిన్లండుప్రజలు ఇచ్చిన స్వాగతం అనితరపూర్వంగా వుంది. ఆయన హోటలుకు చేరినప్పుడు, అక్కడచేరిన లక్షలాది ప్రజలే గాక, ఆ హోటల్లో వుంటున్న వారుగూడా బయటికివచ్చి "హుర్రా, హుర్రా" నినాదాలు చేశారు.

ఆ అనంతరం శ్రీ నెహ్రూ ఫిన్లండు ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. ఇతర మంత్రులను చూచారు. ప్రధాన మంత్రి శ్రీ సుక్సైనెన్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను, దేశాధ్యక్షుడు శ్రీ కెక్కొనెన్ దగ్గరకు తీసుకువెళ్ళి ఒకర్ని, ఒకరికి, పరిచయం చేశారు. ఆ అనంతరం విందు జరిగింది.

నెహ్రూ-హెల్సింకి పత్రికల సమీక్ష

శ్రీ నెహ్రూ రాకను పురస్కరించుకొని హెల్సింకి పత్రికలు స్వాగతి సంపాదకీయాలు వ్రాశాయి. మితివాద పత్రిక 'ఉసిసు ఓమా' ఇట్లా వ్రాసింది: "అంతర్జాతీయంగా శ్రీ నెహ్రూ అంటే ఎన్నో గౌరవ ప్రపత్తులకు, భారత దేశానికి ఆయన చేసిన సేవ, సగం కారణం మాత్రమే. తక్కిన సగమూ, ప్రపంచంలో శాంతికోసం ఆయన చేస్తున్న కృషివల్ల, తటస్థ రాజ్య మండలికి ఆయన నాయకుడవటంవల్ల లభిస్తున్నాయి, ఇందుకు ఆయన మెచ్చుకుంటున్న వాళ్ళు వున్నారు. విమర్శిస్తున్నవాళ్లూ వున్నారు. కొందరు కొందరు నుండలిస్తున్న వాళ్ళు, నిందిస్తున్నవాళ్లూ వున్నారు." పోపులిస్టుల పత్రిక 'సుజామెన్' ఇట్లా వ్రాసింది: "ఫిన్లండు గాని, ఇతర నార్డిక్ దేశాలుగాని, భారత దేశానికి కొత్తలుకావు. తన దేశానికి ఆదర్శాలుగా శ్రీ నెహ్రూ ఈ దేశాలను అనేకసార్లు ఉదహరించారు. అందువల్ల ఆయనరాక, మనకు సమాదరణీయంఅవుతోంది." కమ్యూనిస్టుల పత్రిక 'కాన్సాన్ ఊటిసెట్' ఈలా వ్రాసింది: ప్రపంచంలో ఫిన్లండు ఒకవ భారతదేశం ఇంతోమూల వున్నా అయినా శాంతినిగూర్చి భారతీయ భావాలు, ఫిన్నిష్ ప్రజల భావాలు ఒక్కటిగా వున్నాయి. శాంతియందలి శ్రీ నెహ్రూ గూటలకువ విలువ బ్రహ్మాండమైంది. అందుకు ఆయనకు మేము స్వాగతం చెబుతున్నాము."

గురువారంనాటికి నార్వేలో వుంటారు

శ్రీ నెహ్రూ ఇక్కడ మూడు రోజులపాటు వుండి, గురువారం నార్వే చేరుకుంటారు. అక్కడ ఇంకో మూడురోజులు వుంటారు. శుక్రవారం వాడు ఒక గంటపాటు ప్రపంచ రాజకీయాలను గురించి నార్వే ప్రధాని శ్రీ విన్నార్ గర్హార్డ్‌సన్‌తోను, ఇతర మంత్రులతో చర్చిస్తారు. ఈ సందర్భంలో ఆయుధాల తగ్గింపు వ్యవహారాన్ని గూర్చి వీరు చర్చించ వచ్చునని తెలుస్తున్నది.

డెన్మార్క్‌లో నెహ్రూ విజయం

డెన్మార్క్‌లో శ్రీ నెహ్రూ పర్యటనం ఎంత జయ ప్రదంగా సాగిందో కోపెన్‌హేగన్‌లోని మితవాద పత్రిక "బెర్లిగ్ స్కిటిడెండి" ఇట్లా వ్రాసింది. ఈ పర్యటన అటు ఇటు ఆనంద కారణంగా సాగిపోయింది. ఈ మధ్య ఏ అధికార పర్యటనము ఇంత జయప్రదం అయింది కాదు. ఇటువంటి పర్యటనలు ఎంతటి లాభకారులో, దీనితో వ్యక్తం అయింది. శ్రీ నెహ్రూతో భారత పురాసంస్కృతి విజ్ఞానవాసనలు ఇక్కడికి కొల్లగావచ్చాయి. కష్టప్రపంచంలో శాంతిజీవనం సాగించడం ఎట్లాగో, ఆయన మనకు ఉపదేశించారు. మన దగ్గరనుంచి ఆయన కొంత నేర్చుకున్నారు."

డెల్టా నుంచి త్వరగా ధాన్యం రవాణా ఏర్పాట్లు

వాగన్ల సప్లయికి విజయవాడలో ప్రత్యేకోద్యోగి నియామకం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

హైదరాబాదు, జూన్ 19: రవాణా రద్దీని తగ్గించి, రాష్ట్రంలోని డెల్టాప్రాంతాలనుంచి ఆహార ధాన్యాలను త్వరగా రవాణా చేయించడానికి విజయవాడలో ప్రత్యేకోద్యోగి ఒకరిని కేంద్రప్రభుత్వ ఆహారశాఖ నియమించిందని ప్రభుత్వ ప్రతినిధులలో ఒకరు ఇవాళ చెప్పారు. రైతులకూ వ్యాపారస్థులకూ మధ్య సహకారం పెంపొందించి రైల్వే ఉద్యోగులు వీరి పనులను సకాలంలో నిర్వర్తించేట్లు ఈ ప్రత్యేకోద్యోగి కృషిచేస్తారు.

సామాన్ల రవాణా (వాగన్లు) రైలు పెట్టెలు చాలినన్ని సప్లయి కాకపోవటమే రాష్ట్రంలో ఆహార ధాన్యాల పరిస్థితిలో ఏర్పడిన చిక్కులకు చాలా వరకు కారణమనికూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. రవాణా చిక్కులవల్ల, సామాన్ల రవాణా రైలు పెట్టెలు తగినన్ని సప్లయి కాకపోవడంవల్లా వర్తకులు తమ వద్ద నిలువ వున్న ఆహార ధాన్యాలను విడుదల చేయడానికి వీలుకాక పోతున్నది.

రవాణా చిక్కులవల్ల, సామాన్ల రవాణారైలు పెట్టెలు తగినన్ని సప్లయి కాకపోవడంవల్ల, డెల్టా ప్రాంతంలో ఆరేడు లక్షల టన్నుల బియ్యం నిలవ ఉండిపోయినవి. మామూలుగా డెల్టా ప్రాంతం నుంచి అయిదారు లక్షల టన్నుల బియ్యం ఎగుమతి అవుతవి. ఈ యేడు ఇంతవరకూ లక్షటన్నుల బియ్యం మాత్రమే ఎగుమతి అయినవి. రవాణా చిక్కులు లేకపోయినా కూడా ఇప్పుడు నిలవ ఉండిపోయిన మొత్తం బియ్యం రాష్ట్రంలోని ప్రజలకు సప్లయి అయివుండేదన్న నమ్మకం తనకు లేదని కూడా రాష్ట్రప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

విక్రయ సౌకర్యాలు

హైదరాబాదు, జూన్ 19: వ్యవసాయోత్పత్తులకు రాష్ట్రంలో కలక్రయ విక్రయ సౌకర్యాలూ, ఒక పద్ధతిలో వీటిని అమ్మించే విషయమై రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో కేంద్రప్రభుత్వ సహకారశాఖమంత్రి శ్రీ పంజాబ్‌రావ్ దేశముఖ్

మదరాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటాచలం 17 వ తేదీన కేంద్ర తోళ్ళపరిశోధనాకేంద్రంలో తూర్పుఆసియా ఆర్థిక సహాయసంస్థ ఉపసంఘం అయిదవ సమావేశాన్ని ప్రారంభించారు.

కంపెనీల మధ్య ... లగే అవకాశం

... లో లోపాలను పరిష్కరించ ... ప్రభుత్వం పూనిక: త్వరలో నేనిర్ణయాలు

న్యూఢిల్లీ, జూన్ 17: కంపెనీచట్టం పరిపాలనలోవున్న లోపాలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేకమైన విషయాలను ఆలోచిస్తున్నట్లు రూఢిగా తెలుస్తున్నది.

శ్రీ విశ్వనాథశాస్త్రి సంఘాన్ని, ఈ చట్టం పరిశీలనకు ప్రభుత్వం నియమించింది. వీలైనంత పూర్తికాగానే, తననిర్ణయాలు ఏమిటో ప్రభుత్వం ప్రకటించగలదని అనుకుంటున్నారు.

ప్రస్తుతం అమలులోవున్న చట్టంలోవున్న ప్రధానమైనలోపం, ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలను ఒకమాదిరిగాను, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలను ఇంకో మాదిరిగాను చూడ్డానికి సంబంధించింది. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలో అయితే మేనేజింగ్ ఏజెన్సీ కమిషన్‌కు నియమాలు విధింపబడివున్నాయి. పాలు మొత్తంమీద వచ్చేనికరం ఆదాయంలో 10% మించి కమిషన్ వుండకూడదని నిబంధనవుంది. ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలకు అటువంటి నిబంధన ఏమీ లేదు. ఇట్లాగే ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలమీద లేని నిర్బంధాలు ఎన్నో, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీల మీద వున్నాయి.

1956 లో కంపెనీల చట్టాన్ని సవరిస్తున్నప్పుడు ప్రభుత్వం ఈ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలపట్ల కొంత కనికరం చూపించింది. ఇవి కుటుంబ వ్యాపార సంస్థలుఅని, వీటిమీద నిర్బంధాలువేస్తే కష్టపడుతాయని, ఆలోచించి కొంత కారుణ్యం చూపించింది. ఈ విలువను చూచుకొని, ఇప్పుడు అంతా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలను ఎక్కువ స్థాపించి, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ పద్ధతికి తప్పుకోస్తున్నారు. ఇప్పుడు ఏర్పడుతున్న ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో బోగస్ పద్ధతిగూడా, పూర్వంలాగా వుండటంలేదని తెలుస్తోంది.

మేనేజింగ్ ఏజన్సీ కమిషన్ మీద విధించిన నిర్బంధాలను త్రోసివెయ్యడం కోసం, కొంతమంది మేనేజింగ్ ఏజంట్లు, తమ హక్కులను కంపెనీకు ఇచ్చి, తాము కాసేపు పేర్కొనబడివున్నరీతి మేనేజింగ్ ఏజంట్ల కౌనుంటున్నారు. మరికొంతమందిమేనేజింగ్ ఏజన్సీ పద్ధతిని మానివేసి, అమ్మకం ఏజన్సీపద్ధతిని అవలంబిస్తున్నారు. కాసేపులో ఈ అమ్మకం ఏజన్సీ (సెలింగ్ ఏజన్సీ) పద్ధతిని గూర్చిన ఏర్పాట్లు లేవందువల్ల చట్టం ఇట్లా ఇష్టం వచ్చిన బాటకాలు అడుతున్నారు.

వాటాలను నొక్కిపట్టి, కంపెనీ యాజమాన్యాలను మార్చుకొంటూవున్న ప్రక్రియలకు గూడా తగిన ప్రతిక్రియలు శాసనంలో లేవు. అయితే న్యాయంపలు ఇచ్చే అప్పులను నిబద్ధం చెయ్యడం చేత ఇప్పుడు దుర్లక్షణం కొంచెం ఓపరిల్లినట్లు కన్పిస్తోంది.

వ్యాపార సంస్థలు తమ రిజర్వు నిధులలో కొంత మొత్తాన్ని రిజర్వు బ్యాంకుతో వ్యాపం వుంచాలని ఆర్థిక మంత్రి చేస్తున్న సూచనలో వున్న అర్థం ఇక్కడే వుంది. మేనేజింగ్ ఏజంట్ల కంపెనీల వాటాలను నొక్కిపట్టి చేస్తున్న దుష్కార్యాలను అరికట్టడానికే, అయన ఈ ఎత్తు ఎత్తాడంటున్నారు.

గవర్నరు శ్రీ ఎ. జె. జాన్ సపరివారంగా నిన్న ఉదయం ఉదకమండలం నుండి ఇక్కడికి వచ్చారు.

* * *

ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం 20 వ తేదీన 28 వ తేదీన జరిగే ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి బొంబాయి వెళ్లి 24 తేదీకి తిరిగివస్తారు.



Printed and Published for Nageswara Rao Estate (private) Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street Madras-1. Editor S. Sambhuprasad.

సంతకం చేస్తూ సభ్యుని మరణం

అరగంటసేపు బొంబాయి శాసనసభ వాయిదా

బొంబాయి, జూన్ 17: నూతన బొంబాయి శాసనసభా సమావేశం గుజరాత్ నుండి ఎన్నికైన సభ్యుడు సభామందిరంముందు చనిపోయినందున ఆకుభంతో ప్రారంభమైంది.

అమ్రెలీ జిల్లా వాస్తవ్యుడు శ్రీ హరిప్రసాద్ వి. భట్ సభాభవనంలో ప్రవేశించే ముందు హాజరు పట్టీలో సంతకం చేస్తూ ఒంట్లో బాగా లేదనీ, గుండెలో నెప్పిగా వుందనీ అన్నారు. వెంటనే గది నేలమీద కూలిపోయారు. ఆయనను విశ్రాంతి మందిరంకు చేరవేసి పోఫామీద పడుకోబెట్టారు. మరో డాక్టరు సభ్యుడు ప్రథమచికిత్స చేశారు. సభలోవున్న ఆర్థికమంత్రి డా॥ జీవరాజ్ మెహతా భట్‌కు వైద్యసహాయం ఇవ్వటానికి పరుగెత్తుకొని వచ్చారు. కాని వైద్యంచేసే ముందే భట్ చనిపోయారు. గుండె ఆగినందువలన ఆయన చనిపోయి వుండవచ్చునని వైద్యులు అభిప్రాయపడ్డారు.

చాలాకాలంగా కాంగ్రెసు పక్షం సభ్యుడుగా వుంటున్న శ్రీ భట్ మధ్యాహ్నం 2గంటలకి కవున్సిల్ హాలువద్దకు వచ్చి సరాసరి హాజరు పట్టీలో సంతకం చేయటానికి శాసనసభ్యుల గదికి వెళ్లారు. చనిపోయే సమయానికి ఆయన చిన్నతమ్ముడు బొంబాయి కలెక్టరు శ్రీ సి. వి. భట్ దగ్గరనే వున్నారు. అన్నగారు ప్రమాణం స్వీకరించటం చూడాలని ఆయన అక్కడికి వచ్చారు.

మరణవార్తను విని అప్పుడే ప్రమాణం స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీ బి. బి. చవాన్ శవం వున్నచోటకు వచ్చారు.

శ్రీ చవాన్ సభకు తిరిగి వచ్చి సభా కార్యక్రమాన్ని నిలుపు చేయించి యీ విచార వార్తను సభ్యులకు తెలియజేశారు.

సభలో ప్రవేశిస్తూ సభ్యుడు ప్రాణాలు విడిచటం చాలా విచారకరమనీ ఒక గంటసేపు సభను వాయిదా వేయాలని శ్రీ చవాన్ కోరారు. ప్రతిపక్షం నాయకుడు శ్రీ ఎస్. యం. జోషి కూడా విచారం తెలియజేశారు. తాత్కాలిక కార్యక్షుడు శ్రీ కె. వి. మెహతా సభను గంటసేపు వాయిదా వేశారు.

అలిని మారుమనువు ఇచ్చిన మగడు

తిరుచూరు, జూన్ 18: ఎళవ అనే హరిజనవర్గాలానికి చెందిన ఒక వ్యక్తితన భార్యను ఆమె గూఢప్రియునికిచ్చి స్వయంగా వివాహం చేసిన సమాచారాన్ని ఇక్కడొక పత్రిక ప్రచురించింది. ఇది ఇక్కడకు సుమారు 3 మైళ్లలో ఎడపిల్లి అనే గ్రామంలో జరిగిందిట.

భార్యను మరొకనికి ఇచ్చి వివాహం చేసి, మళ్ళీ ఇంకోమనువు కోరుకోకుండా అని ఆమెకు భర్త హితవుకూడా చెప్పి కొత్త మగనివద్దకు పంపాడు.

ఈ మారుమనువు పెండ్లికూతురుకి మొదటి భర్తవల్ల ముగురు బిడ్డలున్నారు. ఈమె కొత్తభర్త ఈమెకంటే చిన్నవాడు.

ఒకవాడు రాత్రి భర్త ఇంటికివచ్చి వస్తుడు తన భార్య ఒక యువకునితో కలిసిఉన్నట్లు చూసి, గదికిబైట తాళం వేసి వెళ్ళి ఉన్నపట్టున కులపెద్దలందరినీ పిలుచుకువచ్చి పంచాయతీ జరిపించాడు. పంచాయతీలో తన భార్యను ఆమె ప్రియునికిచ్చి వివాహం చెయ్యాదల్చుకున్నట్లు తన నిర్ణయం తెలియపరిచాడు.

పంచాయతీ అనుమతితో, ఆత్మహత్యలకు కూడా చెప్పి, స్వయంగా తాను పెద్దరికం వహించి యథావిధిగా హిందూ విధుల ప్రకారంచి ఆ గ్రామంలోని గుడిలో భార్యను ఆమె ప్రియునికిచ్చి వివాహం చేశాడు. వివాహం ఎళవకులస్థులను ఉద్ధరించడానికి కృషి చేస్తున్న శ్రీ శారాయణగురు ధర్మపరిపాలన దొగంవారి ఆధ్వర్యంలో జరిగింది.

వివాహం అనంతరం మొదటి భర్త భార్యను రెండోభర్త ఇంటికిపంపుతూ "మళ్ళీ మనవుమాత్రం మార్చుకోకు" అని హితవు చెప్పాడు.



పెదముత్తేవి పంచాయతీ బోర్డు సభ్యులు. బాదాపు 18 సంవత్సరాల తరువాత ఈ పంచాయతీబోర్డుకు ఎన్నికలు జరిగినవి. శ్రీమతి కొమినేని సరోజనీదేవి అధ్యక్షురాలుగా ఎన్నికైనారు.

జనతా భీమాపథకం

భీమా ఉద్యోగులకు శ్రీ ధేబర్ పథకం

న్యూఢిల్లీ జూన్ 17: "జనతా భీమా మీకు, దేశానికీ కూడా ఉపయోగపడుతుందని గ్రామీణప్రజలకు బోధపరచి వారికి బాగా నచ్చజెప్పేందుకు భీమా ఉద్యోగులు ప్రయత్నం చేయాలి" అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ యివాళ సలహా ఇచ్చారు.

జనతా భీమాపథకం అంటే ప్రభుత్వము యేదో పన్ను విధిస్తున్నదనే భావం గ్రామాలలో ప్రజలకు, కార్మికులకు కలుగకుండా చూడాలి. ఇది తమ మేలుకోసమేనన్న నమ్మకం కుదర్చాలి. ఇది జరక్కపోతే యీ పథకం జయప్రదం కాదు" అని శ్రీ ధేబర్ హెచ్చరించారు.

భీమా కార్పొరేషన్ ఉత్తర మండలంలో, ఈ పథకానికి శ్రీ ధేబర్ ప్రారంభోత్సవంచేస్తూ యీ సంగతులు చెప్పారు.

ఈ పథకం మామూలు జనంకోసం ఉద్దేశించింది పట్టావిలువ రు 250 లగాయతూ రు 1000 దాకాఉంటుంది. కనీస ప్రీమియం నెలకు రు 1. గ్రామీణ ప్రాంతాలలో, వ్యవసాయదారులకు ఋణబాధ తగ్గించడానికి ఈ పథకం పరోక్షంగా సహాయపడుతుంది. ఈ పట్టా మొత్తం ఎవరికి వారు తమ అవసరాలకు తమ కుటుంబావసరాలకు విని యోగించుకో వీలుంటుంది.

ఈ పథకాన్ని జయప్రదం చేయడానికి మనస్ఫూర్తిగా తోడ్పడతామని, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన కార్మిక నాయకులు హామీ యిచ్చారు.

ఉత్తరమండలం కార్పొరేషన్ మేనేజరు శ్రీ పి. ఆర్. గుప్తయీ పథకంవల్ల గ్రామాలప్రజలు లాభం పొందడమేగాదు, తమడబ్బును ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సాఫల్యానికిఇచ్చామన్న సంతృప్తికూడా పొందగలుగుతారని అన్నారు.

శ్రీ ధేబర్ ప్రసంగిస్తూ, "యింతవరకూ, భీమా వ్యాపారం నగరాలకే పరిమితమై ఉంది. భీమా ప్రయోజనాలు, మొదటిసారిగా యిప్పుడు గ్రామాలకు, పారిశ్రామికులకు కూడా అందుతున్నాయి" అన్నారు. జీవితభీమాను గ్రామాలలో ప్రజలచే ఆదరింపచేయడం చాలా కష్టం. ఇటువంటి కష్టమైన బాధ్యతను యీ కార్పొరేషన్ తన నెత్తిపై వేసుకొన్నది. మామూలు ప్రజలు, యీ పథకం తమకు నిజంగా ప్రయోజనకారియేనా అని అనుమానపడుతున్నారు. ఈ అనుమానం తొలగించి, జనంలో యిదితమ మేలుకోసమేనన్న నమ్మకం కుదర్చాలి. ఇది ఉద్యోగులు చేయవలసిన ప్రధాన కర్తవ్యం. పట్టాదారు శ్రేయస్సే ముఖ్యంగా పెట్టుకొని వ్యవహరించాలి. పల్లెప్రజలలో యిటువంటి నమ్మకం కుదర్చగలిగితే, యీ పథకం జయప్రదం గావడమే గాదు, దేశంలో ఆర్థికవృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడి కూడా ఎంతో పెరుగుతుంది. ఆర్థికంగా దేశం బలపడాలంటే, యిటువంటి పెట్టుబడి యిప్పుడు అత్యవసరం" అని శ్రీ ధేబర్ హెచ్చరించారు.

ప్రజలకు విశ్వాసపాత్రులు కాగలిగినవారినిమాత్రమే ఏజంట్లుగా నియమించాలని ఆయన కార్పొరేషనుకు సలహా ఇచ్చారు.

పల్లెగాను నిర్లక్ష్యమైన పేదిలోగా ప్రీమియం చెల్లించనిచో అందుకు అరు నెలలు గడువు ఇవ్వవచ్చునని నిబంధన సంగతి శ్రీ ధేబర్ ప్రస్తావించి, వైతుకు అతివృష్టి, అనావృష్టి దోపాలవల్ల పంటలు చెడిపోతే, పట్టాకు కొలబడం పట్టకుండా వచ్చేయేడు ప్రీమియం చెల్లించడానికి వీలేర్పర్చాలి అని సూచించారు.

ఈజనతా భీమాపథకం జయప్రదమవుతుందనే, గ్రామాలలో జీవితభీమా వ్యాపారం జయప్రదమవుతుందని ఆధారపడి ఉంటుందని అన్నారు.

భారతదేశంలో అణుశక్తి కేంద్రస్థాపన

ఆరునెలల్లో నిర్ణయం జరుగవచ్చుని లండన్‌లో అభిప్రాయం

లండన్, జూన్ 17: భారతదేశం ఆరునెలల్లో తన మొదటి అణుశక్తి కేంద్రం గూర్చి ఒక నిర్ణయానికి రావచ్చుననీ, డాక్టరు భాభా బ్రిటన్ పర్యటన ఇందుకోసమేనని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తోంది.

భారత అణుశక్తి విజ్ఞాని శ్రీ భాభా ప్రస్తుతం బ్రిటన్‌లోని అణుశక్తి కేంద్రాలను, పరిశోధనా కేంద్రాలను చూస్తున్నారు. ఆయన ప్రముఖ అణుశక్తి విజ్ఞానవేత్తలను కలుసుకుంటారు.

బ్రిటన్‌లో అణుశక్తి కేంద్రాలను చూడటం పూర్తి అయిన తరువాత డాక్టరు భాభా భారతదేశానికి తిరిగి వచ్చే ముందు మరోవారం రోజులు లండన్‌లోనే గడుపుతారు.

డా॥ భాభా భారత అణుశక్తికమిషన్‌కు అధ్యక్షుడు, భారత ప్రభుత్వ అణుశక్తిశాఖ కార్యదర్శిగాక 1955 లో జెనీవాలో "శాంతికాలం ప్రయోజనాలకు అణుశక్తి" గూర్చి ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించారు. డా॥ భాభా బెల్‌గ్రేడులో జరిగిన ప్రపంచ పవర్ మహాసభకు హాజరై ఇక్కడికి వచ్చారు.

నిర్బంధ కేంద్రాలను రద్దుచేయాలి

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్ణయం

జెనీవా, జూన్ 17: అంతర్జాతీయ కార్మిక వ్యవస్థ తాలూకు జట్టిచాకిరీకి సంబంధించిన సంఘం ఏకగ్రీవంగా నిర్బంధ కేంద్రాలరద్దుకు, జాతీయ అల్పసంఖ్యాకులను దేశంనుండి వెళ్లగొట్టటాన్ని అణిచివేయటానికి సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని నార్వే, డెన్మార్కు, స్వీడన్ దేశాలప్రభుత్వ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఖుధారాం నాయుడు సంఘం తుది నిర్ణయం చేసేలోగా ముసాయిదా సంఘం ఈ తీర్మానాన్ని పునఃపరిశీలన చేస్తుంది.

12 లైట్ హౌస్‌ల నిర్మాణం

విశాఖపట్టణం, జూన్ 16: దేశంలో వివిధ ప్రదేశాలలో త్వరలో 12 లైట్ హౌస్‌లు నిర్మించడం జరుగుతుందని తెలుస్తున్నది. ఇవి నిన్న ప్రారంభించిన డాల్ఫిన్స్‌నోస్ లైట్ హౌస్ పద్ధతిమీద నిర్మాణంఅవుతవి. వాటిలో ఒకటి హుగ్లీనదితీరంమీద కౌంటామ్ వద్ద నెలకొల్పడం జరుగుతుంది.

కిటక్ సమీపంగా ఫాల్స్‌పాయింట్ వద్ద, కోణార్క్ వద్ద, కిరశీలో నుట్టంపాయింట్ వద్ద, కోయిల్ తోట్టం వద్ద లైట్ హౌస్‌లు నిర్మిస్తారు. కోయిలక్ వద్ద లైట్ హౌస్ నిర్మాణం పూర్తిఅయినది. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రింద ఢక్కా నావిగేటర్ నెయిన్ నిర్మాణం జరుగుతుంది. ఢక్కా నావిగేటర్ నెయిన్ ప్రధానకేంద్రం బాలసోర్‌లో ఉంటుంది. భువనేశ్వర్, డయముండ్ హార్బర్, భట్‌శిలా ప్రాంతాలలో ఉపకేంద్రాలు నిర్మాణం జరుగుతవి.

అదేవిధంగా బొంబాయి నావిగేటర్ నెయిన్ ప్రధానకేంద్రం సవర్ వద్ద ఉంటుంది వీరవాల్, ధ్రంగధ్ర, బుల్సార్ లలో ఉపకేంద్రాలనిర్మాణం జరుగుతుంది. ఈ కేంద్రాల నిర్మాణం వచ్చేయేడాది ఆఖరికి పూర్తి అవుతుందని తెలుస్తున్నది. (స్వ వి.)

కోడూరు పండ్ల కేంద్రానికి విరాళం

కాకినాడ, జూన్ 16: కోడూరులోని పండ్ల పరిశోధనా కేంద్రం భవన నిర్మాణానికి శ్రీ పైడా సూర్యనారాయణ పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు.

ఈ కేంద్రం అభివృద్ధికి భారత ప్రభుత్వం రు 5 లక్షల రూపాయలు ఖర్చుచేస్తున్నదని భారత ప్రభుత్వ ఆహారశాఖ డెప్యూటీ మంత్రి శ్రీ థామస్ ఇక్కడి వల్లడించేశారు. స్వ. వి.

[illegible] 41 క్రింద [illegible] తేదీన జరిగే [illegible] తీర్పును జూన్ 20 నుండి జులై 3 తారీకు వరకు రెండు వారాలపాటు పొడిగించారు.





1936 "దొంగను పట్టుకో! దొంగను పట్టుకో!" అతి, జనం తేకలు పెట్టింది. వెంటనే రమురామ్ తన కొత్త హెర్క్యులిస్ ఎక్కి దొంగ వెంటబడ్డాడు. వాడు ఎలా పారిపోగలడు? నమ్మకమైన హెర్క్యులిస్‌ను తప్పించుకోవడం దొంగకు సాధ్యమా?

నేడు రమురామ్ తిరిగి అతిగుపొరుగువారికి వీరుడైనాడు. పొరుగింటివాడికి మస్తేచేయగా, వెంటనే డాక్టరును పిలుచుకొనివచ్చి ఆ పాపను పాడాడు. ఆ రోజున పాత హెర్క్యులిస్‌కు నగర్వంతో బహుకు పాలిష్‌చేయించుకున్నాడు.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది; అది జీవిత భాగస్వామి

హెర్క్యులిస్ యజమానిని అడగండి. అది జీవితాంతం వుంటుందని ఆయన చెబుతాడాదాపు 50 సంవత్సరాలుగా మేలురకం సైకిళ్ల ఉత్పత్తిలో అనుభవం గడించినసహాయంతో నుశిక్షితమైన ఈ హెర్క్యులిస్ సైకిల్ ఇప్పుడు టి. ఐ. సైకిల్స్‌వ అత్యధునాతనమైన ఫ్యాక్టరీలో తయారు చేయబడుతున్నది. దాని అందం, మెత్తదనం అతి తేలికగానే దానిని త్రొక్కడానికి వీలుండడం మీరు తప్పక మెచ్చుకుంటారు. మీ కొనగలిగినవాటిలో హెర్క్యులిస్ బహుమేలైనది. అయినా దాని ధర సరసమైనదే.

మీ సైకిల్ మీకు పెట్టుబడి - మీరు ఖర్చు చేసే డబ్బుకు పూర్తి విలువ నిచ్చే హెర్క్యులిస్

ఇండియాలో తయారైనది. టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్. మద్రాసు.

TIC 54.